Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..


epaper.telanganaveena.com 24 మంగళవారం డిసెంబర్ 2024 సంపుటి :2 సంచిక: 91 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-




# దేశ చరిత్రలో అతిపెద్ద రికార్డు

## ఏడాదిన్నరలో పదిలక్షల ఉద్యోగాలు

- దేశాభివృద్ధిలో యువతే కీలక పాత్ర
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియామకపత్రాలు
- యువతను అభినందించిన ప్రధాని మోడీ



2 లో



## పారదర్శకంగా ఉద్యోగనియామకాలు

- రోజ్‌గార్ మేళాలో నియామకపత్రాలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

2 లో

ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కానీ

# నడిపేది బీజేపీ.



హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసే పనిచేస్తున్నాయని, ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ దాన్ని బీజేపీ పార్టీ నడిపిస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు చేయడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని మరోసారి రుజువయ్యిందని స్పష్టం చేశారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ పెద్దలను కలిసిన తర్వాతే కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసిందని తెలిపారు. "తొలుత సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీజేపీ పెద్దలను కలిశారు. ఆ తర్వాత గవర్నర్ కేసు నమోదుకు అనుమతి ఇచ్చారు. తదనంతరం ఏసీబీ కేసు నమోదు చేసిన మరునాడే ఈడీ కేసు నమోదు చేసింది. దీన్ని బట్టి చూస్తే ఆ రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నట్లు స్పష్టమవుతోంది". సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్ చాట్ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ%ొ% ప్రాంతీయ పార్టీలు ఉండకుండా చేయాలన్నది కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి చేస్తున్న కుట్ర అని తెలిపారు. ముఖ్యంగా కేసీఆర్ వంటి బలమైన నాయకులను దెబ్బకొట్టాలని ఆ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, కానీ వాటికి సాధ్యంకాదని తేల్చిచెప్పారు. కక్షసాధింపులో భాగంగానే కేటీఆర్ పై ఏసీబీ, ఈడీ కేసు నమోదు చేశాయని, ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నందునే కేటీఆర్‌ను టార్గెట్ చేశారని చెప్పారు.

### ప్రతిపక్షాలపై అటాక్ చేయడమే సీఎం పని

రాష్ట్రంలో ప్రతీకార పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకార పాలనకు తెరలేపారని, ప్రతిపక్షాలపై అటాక్ చేయటమే పనిగా సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే అల్లు అర్జున్ వ్యవహారాన్ని ప్రభుత్వం తెరమీదికి తీసుకొచ్చిందని అన్నారు.

### ప్రభుత్వం నిర్లక్ష్యంగానే 57 మంది పిల్లలు చనిపోయారు..

తెలంగాణలో 10 శాతం కమిషన్ ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. అందరి కోసం కాకుండా.. కొందరి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ప్రాధాన్యతలు పెద్ద వాళ్లపైనే ఉన్నాయని విమర్శించారు. మెఘా కృష్ణా రెడ్డి వంటి వారి కంపెనీలకు వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్%ొ% పేదలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలకు మాత్రం నిధులు విడుదల చేయడం లేదని ఎండగట్టారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విషాహారం తిని గురుకులాల్లో 57 మంది పిల్లలు చనిపోయారని, వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కాకపోవడం వల్ల అనేక మంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు.

### ప్రపంచ బ్యాంక్‌కు తెలంగాణ తాకట్టు..

సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నా కమ్యునిస్టులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. ప్రపంచ బ్యాంకు చీకటి చరిత్ర నేపథ్యంలో పదేళ్ల పాటు ఆ బ్యాంకును కేసీఆర్ తెలంగాణకు దూరంగా ఉంచారని పేర్కొన్నారు.

# సందేశాత్మక చిత్రాలకు చోటేది

## జైభీమ్ లాంటి సినిమాలకు అవార్డులేవీ

## స్మగ్లర్ లాంటి పుష్ప సినిమాలకు అవార్డులా

## మంత్రి సీతక్క ఆవేదన



2 లో

ములుగు,డిసెంబర్23(తెలంగాణ వీణ):

అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప సినిమా వివాదంపై తెలంగాణ మంత్రి సీతక్క సోమవారం ములుగులో సంచలన వ్యాఖ్యలు చేశారు. జై బీమ్ లాంటి సందేశాత్మక సినిమాలకు అవార్డులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి చిత్రాలకు ప్రోత్సాహకాలు సైతం లేవన్నారు. కానీ ఒక స్మగ్లర్.. పోలీస్ దుస్తులు విప్పి నిలబెట్టి.. పోలీస్‌స్టేషన్ కొన్న సినిమాలకు మాత్రం కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. స్మగ్లర్ హీరో అంటే అదేం సినిమా? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. స్మగ్లర్ హీరో.. స్మగ్లింగ్ కట్టడి చేసే పోలీస్.. విలన్ ఎలా అవుతాడని మంత్రి సీతక్క సందేహం వ్యక్తం చేశారు. అయితే సందేశాత్మక సినిమాలు తీస్తే ప్రజలు స్వాగతిస్తారని ఆమె స్పష్టం చేశారు.

షేక్ హసీనాను

# అప్పగించండి.. భారత్‌కు లేఖ రాసిన బంగ్లాదేశ్

2లో



# పివికి సిఎం రేవంత్ రెడ్డి నివాళి

హైదరాబాద్,డిసెంబర్23(తెలంగాణ వీణ):

భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ తన నివాసంలో పివి చిత్రపటం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. పివి ప్రధానిగా చేసిన సేవలను స్మరించుకున్నారు. దార్శనిక నేత పివి అని కొనియాడారు. తెలుగు ముద్దుబిడ్డ ప్రధానిగా దేశానికి దిశా నిర్దేశం చేశాడని కీర్తించారు.



## అసెంబ్లీని కూడా అబద్దాల వేదికగా మార్చింది

# కాంగ్రెస్ ప్రభుత్వం..

హైదరాబాద్ : డిసెంబర్23(తెలంగాణ వీణ)

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీని కూడా అబద్దాల వేదికగా మార్చింది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హనుమకొండలో సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని హరీశ్‌రావు సందర్శించారు.

4 లో



Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## ప్రమాదంలో వివాహ వ్యవస్థ !

మా నవ సంబంధాలు, కటుంబ, వివాహ వ్యవస్థలపై దేశ సర్వోన్నత న్యాయస్థానం తరచూ తమ తీర్పులలో కీలక వ్యాఖ్యలు చేస్తుంటుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ జంటకు విడాకులు ఇచ్చే సమయంలో పెళ్లి బంధం గురించి సుప్రీంకోర్టు చాలా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. భార్యాభర్తల మధ్య వివాహ బంధం అనేది ఒకరిపై ఒకరికి పరస్పరం ఉండే విశ్వాసంపై ఆధారపడి ఉంటుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఆ జంట మధ్య నమ్మకం, సహచర్యం, వారిద్దరి మధ్య అనుభవాల పునాదులపై నిర్మితమై ఉంటుందని తెలిపింది. తన భర్త నుంచి తనకు విడాకులు మంజూరు చేస్తూ మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ ఇచ్చిన విడాకుల తీర్పును ఆ భార్య సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేసింది. ఆ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. అంటే కలిసి ఉండాలని ఇద్దరిలో ఏ ఒక్కరికీ లేకపోయినా ఆ బంధం నిలబడదని సుప్రీంకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇక, విడాకుల తర్వాత భర్త నుంచి భార్య పొందే భరణానికి సంబంధించిన నిబంధనలు భార్య సంక్షేమానికి ఉద్దేశించినవే తప్ప భర్తను భయపెట్టేందుకో, శిక్షించేందుకో లేక దోపిడీ చేసేందుకో ఉద్దేశించినవి కావంటూ సుప్రీం కోర్టు మరొక కేసులో చేసిన వ్యాఖ్యలు ఎన్నదగినవి. భార్యా బాధితులకు ఊరటనిచ్చేవి కూడా. తన భర్త సంపదకు తగినట్లుగా తనకు భరణం ఇప్పించాలంటూ కేసు వేసిన ఓ గృహిణిని సర్వోన్నత న్యాయస్థానం మందలిస్తూ, ఒకవేళ విడాకులు తీసుకున్నాక భర్త ఆర్థిక పరిస్థితి దిగజారితే బాధ్యత తీసుకుంటారా? అని ప్రశ్నించడం సహేతుకమే. భర్త, అత్తింటివారినుంచి డబ్బు వసూలు చేయాలన్న లక్ష్యంతోనే ఇలాంటి తీవ్రమైన ఆరోపణలతో కేసులు పెడుతున్నారని కూడా ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించడం గమనార్హం. మనోవర్తి అనేది రాజ్యాంగపరంగా సంక్రమించిన హక్కే కాదు, మానవ హక్కుల్లో అది ఒక భాగమని గతంలోనూ సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రత్యేక వివాహ చట్టం, హిందూ వివాహ చట్టం, నేర న్యాయస్మృతి వంటివి మనోవర్తికి సంబంధించిన అంశాలను వివరిస్తున్నాయి. ఈ చట్టాలలోని లొసుగులను ఆధారం చేసుకుని భర్తనుంచి ఎక్కువ డబ్బు గుంజాలనుకునే మహిళలకు తాజా తీర్పు చెంపపెట్టులాంటిదే. గృహహింస నిరోధక చట్టమూ ఇలాంటి ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తమను రాచిరంపాన పెట్టే భర్తలనుంచి, అత్తమామలనుంచి గృహిణులకు రక్షణ కల్పించే ఉద్దేశంతో 2005లో అమలులోకి వచ్చిన ఈ చట్టం కొందరు మహిళలకు పెట్టనికోటలా మారింది. అత్తమామల్ని, భర్తనూ వేధించేందుకు ఈ చట్టం కొందరికి ఆయుధంగా మారుతోందని పలు సందర్భాల్లో న్యాయస్థానాలు ఆందోళన వ్యక్తం చేశాయి. వివాహిత స్త్రీలకు గృహహింస నుంచి రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన సెక్షన్ 498ఎ దుర్వినియోగమవుతోందంటూ గతంలో కలకత్తా హైకోర్టు వ్యాఖ్యానించింది. భర్తతో విభేదించిన మహిళలు అతని తరపు బంధువులందరినీ నిందితులుగా చూపుతున్నారంటూ బాంబే హైకోర్టు ఒక సందర్భంలో అసహనం వ్యక్తం చేసింది. మరో కేసులో అలహాబాద్ హైకోర్టు తీర్పు చెబుతూ పెళ్లికి సంబంధించిన ప్రతి కేసునూ వరకట్న వేధింపుల ఆరోపణలతో పెద్దదిగా చూపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ పేర్కొంది. అంతెందుకు, బెంగళూరుకు చెందిన ఓ టెకీ ఆత్మహత్య ఇటీవల దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. చనిపోయేముందు 80 నిమిషాల సేపు ఆయన చిత్రీకరించిన వీడియోలోనూ, 40 పేజీల సుదీర్ఘ లేఖలోనూ తన భార్య పెడుతున్న చిత్రహింసల గురించి వివరించిన తీరు మానవతావాదుల హృదయాలను ద్రవీభవింపజేసిందంటే అతిశయోక్తి కాదు. ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు వరకట్నం వేధింపుల చట్టాలు దుర్వినియోగం అవుతు న్నాయనీ, ఇలాంటి కేసుల విచారణలో జాగ్రత్తగా వ్యవహరించాలని న్యాయస్థానాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఇదే సందర్భంలో విడాకుల తర్వాత భార్యకు ఎంత భరణం ఇవ్వాలో లెక్కించేందుకు ఎనిమిది అంశాలతో మార్గదర్శక సూత్రాలను కూడా జారీ చేసింది. ఒకప్పుడు ఉద్యోగం పురుష లక్షణం అనేవారు. ఇప్పుడు ఆ నానుడికి కాలం చెల్లింది. గతంలో వంటింటి కుందేళ్లుగా ఉన్న మహిళలు ఇప్పుడు పురుషులతో సమానంగా విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుంటు న్నారు. పురుషాధిక్య ప్రపంచపు కోటలను బద్దలు కొట్టి అన్ని రంగాలలోనూ దూసుకుపోతున్నారు. మంచిదే, అయితే, కాపురాన్ని ముందుకు నడిపించేవి దంపతులు మధ్య ప్రేమాభిమానాలు, ఆప్యాయతానురాగాలే తప్ప, ఒకరిపై ఒకరు చూపే ఆధిపత్య ధోరణులు ఎంతమాత్రం కాదు. పవిత్రమైన హిందూ వివాహ వ్యవస్థ ఇటీవల పలుమార్లు కాలపరీక్షకు లోనవుతోంది. వివాహంపైనా, జీవితంపైనా సరైన అవగాహన లేని దంపతులు చిన్నాచితకా వివాదాలను కూడా భూతద్దంలోంచి చూస్తూ విడాకుల కోసం కోర్టుకు ఎక్కుతున్నారు. ఒకప్పుడు కాపురాల్లో కలతలు రేగితే పెద్దలు జోక్యం చేసుకుని సర్దిచెప్పేవారు. ఇప్పుడు పరిస్థితిలో మార్పు వచ్చింది. పిల్లలు విడాకులు తీసుకోవాలనుకుంటే సర్దిచెప్పడం అలా ఉంచి, పెద్దలే దగ్గరుండి విడాకులు ఇప్పించే పరిస్థితులు దాపురించాయి. మరోవైపు, వివాహ వ్యవస్థ ఒడిదుడుకులకు లోనవుతున్న విషయాన్ని గమనిస్తున్న యువతీ యువకులు పెళ్లిని కాదని, సహజీవనం వైపు మొగ్గుచూపుతున్నారు. దీని వల్ల భారతీయ వివాహ వ్యవస్థ ఉనికే ప్రమాదంలో పడుతోంది. గృహి హింస, మనోవర్తి చట్టాలు దుర్వినియోగం అవుతున్నంత మాత్రాన వాటిని రద్దు చేయాలనే వాదనలు ఎంతమాత్రం సహేతుకం కాదు. ఇప్పటికీ సమాజంలో మహిళలపట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. గృహహింసకు లోనవుతూనే ఉన్నారు. కాబట్టి, వారికి రక్షణగా రూపొందిన చట్టాలలోని లొసుగులను పరిహరించే ప్రయత్నం జరగాలి. వాటిని ఆసరా చేసుకుని భర్తలను, అత్తమామలను వేధించాలనుకునే మహిళల భరతం పట్టేలా చట్టాలను పటిష్టంగా రూపొందించాలి. లేనిపక్షంలో పవిత్రమైన వివాహ వ్యవస్థ నాశనమయ్యే ప్రమాదం ఉంది.

మొదటి పేజీ తరువాయి

# దేశ చరిత్రలో అతిపెద్ద రికార్డు



**న్యూఢిల్లీ,డిసెంబర్23(తెలంగాణ వీణ):**

తమ పాలనలో యువతకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ఒకటిన్నర ఏళ్లలో 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. దేశ చరిత్రలో ఇది పెద్ద రికార్డ్ అని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో నిజాయతీ, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నేడు జరుగుతున్న రోజ్‌గార్ మేళాలోనూ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కొత్తగా నియామకమైన 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియమితులైన వారిని అభినందించారు. భారతదేశ యువతతో మాట్లాడేందుకు తాను కువైట్ నుంచి రాత్రి భారత్ వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత దేశంలోని యువతతో తన మొదటి కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భారతదేశ యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ప్రధాని ఉద్ఘాటించారు. దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తారని.. వారిలోని సామర్థ్యాలను వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వం మరింత ముందుకువెళ్తుందని అన్నారు. ఇలా ఉద్యోగాలు పొందినవారంతా భక్తితో, నిజాయతీతో దేశం కోసం పని చేస్తున్నారని.. ఇలాగే ముందుకుసాగితే 2047 కల్లా వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి యువత పైనే ఆధారపడి ఉంటుందని.. అయితే గత ప్రభుత్వాలు వారికి సరైన ఉపాధి కల్పించకపోవడం వల్ల దేశం వెనకబడిపోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని.. అందుకనుగుణంగా మేక్‌ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం భారత్ అన్నిరంగాల్లో ముందుకువెళ్తుందని.. అంతరిక్షం, రక్షణ, మొబైల్ తయారీ, పునరుత్పాదక ఇంధనం, పర్యటక రంగాల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళాలో అందించిన నియామక పత్రాల్లో అధిక సంఖ్యలో యువతులు ఉన్నారని మోదీ పేర్కొన్నారు. మహిళలు అన్నిరంగాల్లో స్వయంప్రతిపత్తిని సాధించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అన్ని ప్రాంతాల యువతకు అనుకూలంగా ఉండేందుకు 13 భారతీయ భాషల్లో రిక్రూట్‌మెంట్ పరీక్షలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వెల్లడించారు. రోజ్‌గార్ మేళా ద్వారా ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని ప్రధాని మోదీ ప్రస్తావించారు. గత 10 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, సంస్థల్లో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలనే ప్రచారం జరుగుతోందన్నారు. నేటికీ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్లు ఇచ్చారు. గత ఏడాదిన్నర కాలంలో మా ప్రభుత్వం దాదాపు 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలను శాశ్వతంగా కల్పించిందని మోదీ పేర్కొన్నారు. ఇది స్వతహాగా భారీ రికార్డు అని ప్రధాని అన్నారు. ఈ విధానంలో యువతకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు గత ప్రభుత్వాల హయాంలో ఇలాంటి చొరవ జరగలేదని, నేడు దేశంలో లక్షలాది మంది యువత ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువత బలం, నాయకత్వం నుంచే పుడుతుందని ప్రధాని అభిప్రాయం వ్యక్తం చేశారు. పారదర్శకమైన సంప్రదాయం నుంచి వస్తున్న యువత పూర్తి భక్తి, నిజాయితీలతో దేశ సేవలో నిమగ్నమై ఉన్నందుకు సంతోషిస్తున్నట్లు ప్రధాని అన్నారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పమన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో పూర్తి విశ్వాసం ఉందన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం అనేక విధానాలను తీసుకొచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్వావలంబన భారత్ ప్రచారం, స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా ఇలా ప్రతి స్కీమ్ యువతను కేంద్రంగా చేసుకుని రూపొందించినట్లు వెల్లడించారు. అంతరిక్ష రంగంలో భారత్ తన విధానాలను మార్చుకుంది. భారతదేశం తన రక్షణ రంగంలో తయారీని ప్రోత్సహించింది. దీనిలో యువత ఎక్కువగా లాభపడింది. నేడు భారతదేశ యువత కొత్త విశ్వాసంతో నిండి ఉంది. ప్రతి రంగంలోనూ యువత విజయపతాకం రెపరెపలాడుతోంది. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అవతరించామని ప్రధాని గుర్తు చేశారు. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా ఉంది. ఈ క్రమంలో ఒక యువకుడు తన సొంత స్టార్టప్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నప్పుడు, వారు పూర్తి పర్యావరణ వ్యవస్థను పొందుతారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నేడు దేశంలోని వేలాది మంది యువత జీవితాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ఈ రోజు ఇచ్చిన 71,000 ఉద్యోగాల్లో 29 శాతానికి పైగా ఓబీసీలు, 15.8 శాతం షెడ్యూల్ కులాలు, 9.6శాతం షెడ్యూల్ తెగలు ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే ఎన్డీఏ హయాంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో వెనకబడిన తరగతుల రిక్రూట్‌మెంట్ 27శాతం పెరిగిందని చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

# పారదర్శకంగా ఉద్యోగనియామకాలు

**హైదరాబాద్,డిసెంబర్23(తెలంగాణ వీణ):**

అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చాంద్రాయణగుట్ట సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 526 మందికి ఆయన నియామక పత్రాలు అందజేశారు. దేశ వ్యాప్తంగా 71 వేల మందికి నేడు నియామక పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. పూర్తి పారదర్శక విధానంలో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దళారుల మాట విని మోసపోవద్దని ఉద్యోగార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 10 రోజ్ గార్ మేళాలు పూర్తి అయ్యాయని, ఇది 11 వ మేళా అని ఆయన అన్నారు. ఈ రోజుతో కలుపుకొని సుమారుగా పది లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నా. ప్రతి నెల ఉద్యోగ నియామకాలు జరగాలి, ఖాళీలు ఉండొద్దు అని ప్రధాని ఆదేశాలు ఇచ్చారన్నారు. అందుకే రెగ్యులర్ గా నియామకాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. గతంలో ఉద్యోగ నియామకాల్లో అవినీతి జరిగేది.. ఇప్పుడు పూర్తిగా పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయని, నా మంత్రిత్వ శాఖలో మొత్తం రెగ్యులర్ కాంట్రాక్టు ఇతర కలిపి 8 లక్షల ఉద్యోగులు ఉంటారు? ఖాళీలను వెంటనే భర్తీ చేస్తున్నామన్నారు. కరోనాతో ఎన్నో దేశాలు ఆర్థికంగా అతలాకుతలం అయ్యాయని, మన దేశంలో తయారు అవుతున్న మొబైల్ ఫోన్‌లను అభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి అవుతున్నాయని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మన దేశంలో 5జి సేవలు అందుతున్నాయి? చాలా దేశాల్లో 5జి లేదని ఆయన అన్నారు. అతి తక్కువ ఛార్జ్ తో నెట్ సేవలు అందిస్తున్న దేశం మన దేశం అని, దేశం లో ఐఖఎ/డిజిటల్ ట్రాన్సాక్షన్స్ పెరిగాయన్నారు. డిఫెన్స్ పరికరాలు ఎగుమతి చేస్తున్నామన్నారు. మన దేశ యువత అతి తొందరలోనే ప్రపంచాన్ని శాసిస్తుందన్నారు కిషన్ రెడ్డి. మన తల్లి దండ్రులను, మన గ్రామాన్ని, మన మాతృ దేశాన్ని, మన గురువులను ఎప్పటికీ మరవకూడదన్నారు. అభివృద్ధి, సంక్షేమం అందరికీ చేరాలన్నదే తమ ఆకాంక్ష అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. హకీంపేట్‌లోని నిసా కేంద్రంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 340 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే 8.50 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. కేంద్ర ఉద్యోగాల్లో అన్ని శాఖల ఖాళీలు భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

### రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కానీ

# నడిపేది బీజేపీ.

### భూ భారతితో భద్రత ఉండదు..

భూభారతితో భూభద్రత ఉండదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. భూభారతి చట్టం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను నాశనం చేస్తున్నదని అన్నారు. భూభారతి తిరోగమన చర్యగా అభివర్ణించారు. ధరణిపై విషప్రచారం చేశారని, ప్రజలు తిరిగి ధరణి వ్యవస్థనే కావాలని ఉద్యమించే పరిస్థితి వస్తుందని తెలిపారు.

### తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే కుట్ర

తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీసే కుట్ర చేస్తున్నదని, దాన్ని తాము బలంగా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. గ్రామ గ్రామానా ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తామని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఒక కొత్త ప్రాజెక్టు కూడా చేపట్టలేదని విమర్శించారు. ఇప్పటికే నడుస్తున్న ప్రాజెక్టులను కూడా పూర్తిచేయని పరిస్థితి కనిపిస్తోందని అన్నారు. ముఖ్యంగా కొద్దిపాటి నిధులు వెచ్చించి మూడు నాలుగు కిలోమీటర్ల మేర పనులు చేపడితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఇప్పటికే నీళ్లు అందేవని వివరించారు. కానీ ప్రాజెక్టును పూర్తి చేయడానికి మాత్రం ప్రభుత్వానికి మనసు రావడంలేదని స్పష్టం చేశారు. పరిమిత నిధులు వెచ్చించడం ద్వారా పూర్తయ్యే ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం విస్మరించడం దారుణం అని అన్నారు.

### ఒక్కో మహిళకు రూ. 30 వేలు బాకీ

కేంద్ర ప్రభుత్వం నుంచి పుష్కలంగా నిధులు వస్తున్నాయని ప్రభుత్వమే చెబుతుంది కానీ ఒక పైసా కూడా ప్రజలకు చేరడం లేదని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ అమలు చేయడం లేదని, తద్వారా ఒక మహిళకు ప్రభుత్వం రూ. 30000 బాకీ పడిందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు పేరిట బస్సుల సంఖ్యను తగ్గించారని, తద్వారా మహిళలే కాకుండా విద్యార్థులు కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

### జగిత్యాలకే పరిమితం కాను..

మరోవైపు, జగిత్యాల నుంచి పోటీ చేస్తారా అని విలేకరులు అడగగా%ొ%. తను కేవలం జగిత్యాలకే పరిమితం కాదని, రాష్ట్రవ్యాప్తంగా ఏ సమస్య వచ్చినా వెళ్తానని, రాష్ట్రవ్యాప్త కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని స్పష్టం చేశారు. అలాగే, తెలంగాణ జాగృతి, బీఆర్ఎస్ పార్టీ వేరువేరు కాదని, కలిసే పని చేస్తాయని కవిత చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

# సందేశాత్మక చిత్రాలకు చోటేది

రెండు హత్యలు చేసిన నేరస్థుడు మహారాష్ట్రలో పుష్ప 2 సినిమా చూస్తూ దొరికిపోయాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అయినా మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మతాలు, కులాలు ముఖ్యం కాదని.. మనిషికి ఉండవలసింది మానవత్వమని సీతక్క స్పష్టం చేశారు. మానవత్వం ఉన్న సినిమాలకు ప్రోత్సాహం అందిం చాలని కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆమె సూచించారు. చంకలో బిడ్డ పెట్టుకుని ఒక పేద మహిళపై హక్కులు కోసం పోరాడిన జై బీమ్ సినిమాకు అవార్డు సైతం రాలేదన్నారు. అయితే సినిమాలను మాత్రం తాము గౌరవిస్తామని చెప్పారు

# షేక్ హసీనాను అప్పగించండి.

**న్యూఢిల్లీ: డిసెంబర్23(తెలంగాణ వీణ)**

**మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలని ఇవాళ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు లేఖను రాసింది. 77 ఏళ్ల హసీనా.. గత ఆగస్టు 5వ తేదీ నుంచి ఇండియాలోనే నివసిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో ఆమె ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తడంతో.. హసీనా దేశం విడిచి వెళ్లారు. ఢాకాకు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్.. షేక్ హసీనాతో పాటు ఆమె మంత్రులకు, సలహాదారులకు, మాజీ మిలిటరీ అధికారులకు అరెస్టు వారెంట్ జారీ చేసింది.హసీనా ప్రభుత్వాధికారులు ఊచకోతకు పాల్పడినట్లు ఆ లేఖలో ఆరోపించారు. షేక్ హసీనాపై న్యాయవిచారణ చేపట్టేందుకు ఆమెను ఢాకాకు పంపాలని భారత్‌ను దౌత్యపరంగా అభ్యర్థించినట్లు తాత్కాలిక ప్రభుత్వ విదేశీ వ్యవహారాల సలహాదారు తౌహిద్ హుస్సేన్ తెలిపారు.హసీనా అప్పగింతకు చెందిన లేఖను ఢాకాలో ఉన్న విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖకు సమర్పించినట్లు హెూం అడ్వైజర్ జహంగీర్ ఆలమ్ తెలిపారు.**

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# పివి కి మహేష్ నివాళులు

తెల్సంగాణ వీణ,

హైదరాబాద్ భారత రత్న మాజీ ప్రధాని పీవి నరసింహరావు 20వ వర్ధంతి సందర్భంగా పీవీ జ్ఞానభూమి వద్ద టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సోమవారం నివాళులు అర్పిం చారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల పితామహుడు,అపర చాణక్యుడు, బహుభాషా వేత్త పీవీ నరసింహా రావు, కాంగ్రెస్ పార్టీ ఆస్తి పీవీ నరసింహారావు, గొప్ప సంస్కరణశీలి, మేధావి పీవీ చరిత్రను దేశం ఎన్నటికీ మర్చిపోదన్నారు.దేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి తరువాత దివలా అంచున ఉన్న ఆర్థిక వ్యవస్థను కాపాడిన గొప్ప ఆర్థిక వేత్తని మహేష్ కుమార్ కొనియాడారు.పీవీ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుందన్నారు.ఆయన నిత్య విద్యార్థి అని తెలిపారు.

# సమ సమాజ “మార్గ” నిర్దేశకులు, మాజీ ప్రధాని, భారతరత్న, కీ, శే పి.వి నరసింహారావు...

డా.తనుగుల జితేందర్ రావు

ఘన చరిత్రలో తానో భాగమై చరిత్రని సృష్టించుకున్న ధ్రువతార పీ.వీ నరసింహారావు...టి వై జి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్, డాక్టర్ తనుగుల జితేందర్ రావు.

తెలంగాణ వీణ, హైదరాబాద్....

ఘన చరిత్రలో తానో భాగమై తనకోసం చరిత్రనే మలుచుకున్న ప్రజ్ఞాశీలి, అనుక్షణం వెలుగులుపంచే ధ్రువతారగా వెలుగుతూ ఉమ్మడి రాష్ట్రాల ప్రజల మనసుల్లోనే కాకుండా యావత్ భారతదేశ ప్రజలు చిరకాలం గుర్తుంచుకునే మహానేత మాజీ ప్రధాని, భారతరత్న దివంగత పీ.వీ నరసింహారావు అని టీవైజె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తణుగుల జితేందర్ రావు అన్నారు. సోమవారం పీ. వీ నరసింహారావు 20 వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని పీ. వీ ఘాట్ లో ఆయనకు ఘన నివాళులు అర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముద్దు బిడ్డ మాజీ ప్రధాని, భారతరత్న, కీ, శే పి.వి నరసింహారావు సరళీకృత విధానాలతో ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించి, ప్రపంచీకరణ నేపథ్యంలో సంస్కరణలతో దేశానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించిన దార్శనికుడని స్మరించుకున్నారు. అప్పట్లో దేశం ఆర్థిక సంక్షోభం దిశగా వెళుతున్న పరిస్థితుల్లో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి పీ. వీ నరసింహారావు చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల ముద్దు బిడ్డగా కీర్తి గడించిన పీ. వీ చరిత్రలో తన కోసం ఓ ప్రత్యేకతను ఏర్పరచుకున్న ఎంతో గొప్పవారు అని అన్నారు. భారతదేశ ప్రజల కోసం పీ. వీ కన్న కలలు నిజం కావాలని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అలానే పాల్గొన్న వారు టీఎస్ డ్రగ్ డైరెక్టర్ అమృత్ రావు.టి వై జే ఫ్ వైస్ ప్రెసిడెంట్ జీవన్, టి వై జే ఎఫ్ జిల్లా మండలాలా జర్నలిస్టులు ఘనంగా నివాళులు అర్పించారు.




# అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసింది ఓయూ జేఏసీ నాయకులు కాదు కాంగ్రెస్ గూండాలు బుషిపాక గణేష్ మాదిగ..

తెలంగాణ వీణ/ఓయూ:

ఉస్మానియా యూనివర్సిటీ పేరు చెప్పి అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేయడాన్ని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులుగా తీవ్రంగా ఖండిస్తున్నాం.. ఓయూ జేఏసీ గా చెప్పుకునే నాయకులు కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పనిచేస్తున్నారు. వాళ్లు కాంగ్రెస్ పార్టీలో ఉన్న యువజన నాయకులు కాబట్టి పోలీసులకు వాంగ్మూల్యంలో తప్పుడు సమాచారం ఇచ్చారు కాబట్టి వారి మీద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఇంట్లోకి జొరబడి విధ్వంసం చేసి అలజడి సృష్టించి వారి కుటుంబ సభ్యులను భయాందోళనకు గురి చేశారు కాబట్టి వారీ మీధ చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.. సంధ్య థియేటర్ ఘటనలో మృతి చెందిన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నాం.. వారి కుటుంబానికి న్యాయం జరగాలని కోరుకుంటున్నాం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నటువంటి పౌరులుగా ఒకరి ఇంటిపైదాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం..




# అమిత్ షా ను తక్షణమే భర్తరఫ్ చేయాలి

## ఓయూ ప్రొఫెసర్ సౌధ సవీన్ డిమాండు

తెలంగాణ వీణ/ఓయూ:

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ప్రొఫెసర్ సౌధ సవీన్ ఆధ్వర్యంలో ఓయూ ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రొ. సౌధ సవీన్ మాట్లాడుతూ “బడుగు బలహీన వర్గాల జీవితాలను మార్చిన దేవుడు డా.బి.ఆర్. అంబేద్కర్. మేం అంబేద్కర్ ను తలుచుకుంటే అమిత్ షా కు భయమెందుకు. డా.బి.ఆర్. అంబేద్కర్ పై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగంగా భావిస్తున్నాం. నేడు భారత సమాజం మొత్తం కూడా బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్పదనాన్ని కీర్తిస్తుంటే ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ రాజకీయ పార్టీ బీజేపీ మాత్రం ఆయన గొప్పదనాన్ని తక్కువ చేసే కుట్రలు, ఆయన రాసిన భారత రాజ్యాంగాన్ని ఎత్తివేసే కుట్రలు, ఆయన కల్పించిన రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్రలు చేస్తున్నాయని, ఒక వైపు మోడీ ఛాయ్ వాలా ప్రధాన మంత్రి అయ్యాడంటే కారణం అంబేద్కర్ అంటుంటే, ఆయన మంత్రి వర్గంలోని వ్యక్తి మాత్రం అంబేద్కర్ ను అవమానించడం సిగ్గు చేటు. అమిత్ షాను మంత్రి వర్గం నుండి తక్షణమే బర్తరఫ్ చేయాలి. పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రొ. కొండా నాగేశ్వర్, ప్రొ. మాయాదేవి, ప్రొ. కరుణ సాగర్, ప్రొ. కరుణ రూప్ల, ప్రొ. వనిత బాగ్దే, డా. యుగంధర్, డా. మంచాల లింగస్వామి, డా. రామేశ్వర్, డా. వెంకటేశ్వర్లు, డా. ప్రేమ్, అంసా నాయకులు నామ సైదులు, మంచాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# జోష్ గా భాష్యం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ...

తెలంగాణవీణ, అల్వాల్

అల్వాల్ సూర్యనగర్ లోని భాష్యం పాఠశాల వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మైనంపల్లి రజిత, రైడర్ జోష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభాపాటవాలు పెంచే విద్యకు, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, చక్కని ప్రణాళికలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షంగా నిలిచాయి. కార్యక్రమములో జెడ్ ఈఓ మార్కండేయులు , ప్రిన్సిపాల్ అమూల్య వార్షిక ఫలితాలను వెల్లడించారు. పాఠశాల కార్యక్రమాలను, నిర్వహణ విధానాన్ని వివరించారు. ఆద్యంతం ఎంతో ఉత్సాహకరంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు.






# ఆల్విన్ కాలనీ లో ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

తెలంగాణ వీణ, హైదరాబాద్....

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ రాబోయే తరాలకు అందించాలని సంఘసేవకుడు, జీహెచ్ఎంసీ మాజీ అధికారి రామస్వామి పిలుపునిచ్చారు. రామస్వామి ఆధ్వర్యంలో మియాపూర్, ఇంద్రారెడ్డి కాలనీలోని ఆల్విన్ కాలనీ పీజేఆర్ పార్క్ లో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో స్థానిక మహిళలు, విద్యార్థులు పాల్గొని తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా రంగు రంగుల ముగ్గులు వేసి ప్రతిభను చాటుకున్నారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు మాజీ అధికారి రామస్వామి, యూసుప్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తోజు శ్రీదేవి, ముత్తోజు ప్రియాంక, అంజలీదేవి, వరలక్ష్మి, లక్ష్మి, వరలక్ష్మి తో పాటు మహిళలు పాల్గొన్నారు.






# నేడు 8 వ వార్షికోత్సవ వేడుకలు..

తెలంగాణ వీణ / కంటోన్మెంట్

బోయిన్ పల్లి వి.ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించి 8 సంవత్సరాలు విజయవంతం గా పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం హాస్పిటల్ లో 8 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా తెలంగాణ రవాణా శాఖ,బి .సి.శాఖ, హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, బి.సి,ఎస్.సి మైనారిటీ అఫైర్స్ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొననున్నారు.వీరితో పాటు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్,మేడ్చల్ ఎమ్మెల్యే మల్లా రెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు ,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్, బోర్డ్ మాజీ సభ్యులు భానుక మల్లికార్జున్ జక్కుల,పాండు యాదవ్ ,బోయిన్ పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొనున్నారని ఆసుపత్రి ఎం.డి.నంద కిషోర్ తెలిపారు..



# అమిత్ షా వ్యాఖ్యలతో మనోభావాలు దెబ్బ తిన్నాయి

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమర్

తెలంగాణ వీణ వీన హైదరాబాద్

భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్ లో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలతో దేశ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయనీ పి ఏ సీ సీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు.అమిత్ షా వ్యాఖ్యలపై ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.మహేష్ కుమార్ సోమవారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాదారు.తక్షణం కేంద్ర కేబినెట్ నుంచి అమిత్ షా ను తొలగించాలని,అమిత్ షా వ్యాఖ్యలతో అంబేద్కర్ పట్ల బీజేపీ వైఖరి మరోసారి బహిర్గతమైందని గుర్తు చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటు అత్యున్నత వ్యవస్థ అని,బీజేపీ కుట్ర పూరితంగా రాహుల్ గాంధీ క్యారక్టర్ దెబ్బతీసే విధంగా హత్యా యత్నం కేసు నమోదు చేసింద ని ఆరోపించారు.





# 2018 బ్యాచ్ పరిశోధక విద్యార్థుల సబ్మిషన్ గడువును సంవత్సర కాలం పొడిగించాలి.

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్,ఓఎస్డి వినతిపత్రం అందజేసిన విద్యార్థి సంఘాల నాయకులు, పరిశోధక విద్యార్థులు.ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు మరియు పీ.హెచ్డీ పరిశోధక విద్యార్థులు మాట్లాడుతూ...2018 సంవత్సరంలో జాయిన్ అయిన పీహెచ్.డి విద్యార్థులు కరోనా లాక్ డౌన్ వల్ల 2020 నుండి 2022 వరకు రెండు సంవత్సరాల కాలంపాటు పరిశోధన ఆగిపోయింది. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి మొదటి తరంగా పరిశోధన చేస్తున్న విద్యార్థులకు పెల్లోషిప్స్ లేక అనేక ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగింది.అనేక ఆర్థిక సమస్యలతో సతమవుతున్న సందర్భంలో యూనివర్సిటీ యంత్రాంగం డెడ్ లైన్ లు పెట్టడం వల్ల అనేక ఇబ్బందులకు గురై సబ్మిషన్ చేయలేకపోతున్నారు.పీ.హెచ్డీ పరిశోధనకు మాకు అదనంగా సంవత్సరకాలం పాటు గడువును పొడగించాలనీ, ప్రోగ్రెస్ సెమినార్-2 కు మరియు రిసెర్చ్ డిజైన్ సెమినార్ కు కూడా అనుమతి ఇవ్వాలని అదేవిధంగా ప్రీ పీహెచ్డీ విద్యార్థులు మరోసారి పరిక్ష రాసేందుకు అనుమతి కల్పించాలని కోరడం జరిగింది 2016-17 బ్యాచ్ పరిశోధకుల సబ్మిషన్ కు కూడా అనుమతి ఇవ్వాలని కోరడం జరిగింది.దీనికి రిజిస్ట్రార్,ఓ.ఎస్.డి సానుకూలంగా స్పందించారు. వీసీ దృష్టికి తీసుకెళ్తామన్నారుఈ కార్యక్రమంలో...ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ,డిబిఎస్ఏ రాష్ట్ర కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్,టి ఎస్ పీ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు వలిగొండ నరసింహా,ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు అరుణ్,విద్యార్థి నాయకులు కాంతి ప్రణయ్ కుమార్, కాంపాటి



వెంకన్న,సామ్రాట్ అజయ్,జన్నపాల మహేష్,సైదులు,వంశీ,ఆంజనేయులు,రాం మూర్తి,అరవింద్ వివిధ విభాగాల పరిశోధక విద్యార్థులు శ్రీనివాస్,వాణి,అలేఖ్య,నాగమ్మ,చందు,వెంకటేష్,రాకేష్,రాఘవేంద్ర ప్రసాద్,రవి,సంపత్ కుమార్, నాగేశ్వరరావు,ప్రవీణ్,కొమరయ్య,మృత్యుంజయ్,హేమ సుందర్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# హబ్సిగూడలో మిని క్రిస్మస్ వేడుకలు..

**తెలంగాణ వీణ/తార్నాక:**

హబ్సిగూడ వీధి నెంబర్ 1 లో మిని క్రిస్మస్ వేడుకలు హబ్సిగూడ నాయకులు అనాపతి గణేష్ ,వెంకటేష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.హప్సిగూడ డివిజన్ ఇంచార్జ్ సోమిరెడ్డి డిసెంబర్ 25 క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని హబ్సిగూడ లో మినీ క్రిస్మస్ వేడుకలు క్రైస్ట్ పేరు పవర్ చర్చ్ పాస్టర్స్ షామబ్రామ్ చిట్టక్క బ్రణం హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ సిహెచ్ లక్ష్మీనారాయణ గ్యార ఉపేందర్ నాని బబ్బి ఉట్ల రవికుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ముందుగానే సెమీ క్రిస్మస్ వేడుకలు ప్రపంచమంతటా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.



మొదటి పేజీ తరువాయి

# అసెంబ్లీని కూడా అబద్దాల వేదికగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వం.. మండిపడ్డ హరీశ్‌రావు

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పనిముట్లు ఇవ్వలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అంటడు, స్ప్రింక్లర్లు ఇవ్వలేదంటడు, రుణమాఫీ చేయలేదంటడు. మేం రైతులకు ఇవన్నీ ఇవ్వకపోతే రాజీనామా చేస్తా.. మీరు సిద్ధమా భట్టి విక్రమార్క అని ప్రశ్నిస్తే సమాధానం లేదు. బీఆర్ఎస్ రూ. 7 లక్షల కోట్ల అప్పు చేసిందని అసెంబ్లీలో అబద్ధాలు చెప్పారు. అసెంబ్లీలో నేను లెక్కలతో సహా అప్పుజెప్పిన. బీఆర్ఎస్ చేసింది కేవలం రూ. 4 లక్షల 17 వేల కోట్లే అని, మీరు రూ. 7 లక్షల కోట్ల అప్పు అని అబద్ధాలు చెప్తే లీగల్‌గా చర్యలు తీసుకుంటమని చెప్పానని హరీశ్‌రావు పేర్కొన్నారు.సర్వశిక్ష అభియాన్ 1523 ఉద్యోగాలు మేమే ఇచ్చినం, మీ సమస్యల పరిష్కారానికి అండగా ఉంటం. చాయ్ తాగినంత సేపట్లో మీ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి, ఇప్పటికీ చేయలేదు ఈ ముఖ్యమంత్రి. అందుకే మీరు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టి, ప్రజల ముందు వారి నిజస్వరూపాన్ని బయట పెట్టాలె. కేసీఆర్ చేసిన పనులన్నీ మీకు అర్థమవుతున్నయి. అందుకే నిజం నిలకడ మీద తెలుస్తది అన్నరు. ఇవాళ ప్రశ్నిస్తే కేసులు, అడిగితే కేసులు, ప్రజా ప్రభుత్వంలో 7వ గ్యారంటీ పరిస్థితి ఇవాళ రాష్ట్రంలో ఉన్నదా? పాలసీ మ్యాటర్ అడిగితే హౌస్ అరెస్టు, కేసులు పెడుతున్నరు అని హరీశ్‌రావు మండిపడ్డారు.సినీ హీరో అల్లు అర్జున్‌ను అరెస్టు చేసినవు సరే, కొండారెడ్డిపల్లె మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు కారణమైన నీ సోదరుడు తిరుపతి రెడ్డిని కూడా అరెస్టు చేయించు. ఎందుకు అరెస్టు చేయించడం లేదు, చట్టం కాంగ్రెస్ పార్టీకి చుట్టమైందా? 54 మంది హాస్టల్ విద్యార్థులు మరణిస్తే.. ఇది ప్రజా పాలనా? లగచర్ల రైతులకు బేడీలు వేస్తే.. ఇది ప్రజా పాలనా? సీఎం రేవంత్ రెడ్డీ, నువ్వు మనిషివైతే, మాట మీద నిలబడితే, సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించు అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

### చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం చేయనున్న నేపథ్యంలో.. ఏర్పాట్లపై రైల్వే, ఇండస్ట్రియల్, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించిన

# మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటె రాజేంద్ర..

**తెలంగాణ వీణ/నాచారం:**

ఈనెల 28 న చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం చేయనున్న నేపథ్యంలో.. ఏర్పాట్లపై రైల్వే, ఇండస్ట్రియల్, మున్సిపల్, రెవెన్యూ, పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటె రాజేంద్ర, కార్యక్రమంలో ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్ రెడ్డి, తాడూర్ శ్రీనివాస్.అలాగే తెలంగాణ ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబుతో సంబంధిత అధికారులతో చర్చించటం జరిగింది.వారితో పాల్గొన్న నాయకులు పోతగాని గోపాల్ గౌడ్, రేవు నర్సింహా, సంతోష్ గుప్తా, అనుముల మహేష్ కుమార్, బేక్కరీ రవీంద్రారెడ్డి మరియు ఇతర నాయకులు.....



# అంగరంగవైభవంగా పివి సింధి పెళ్లి

## ఉదయపూర్ వేదికగా ఒక్కటైన జంట - నేడు హైదరాబాద్‌లో వివాహ విందు






**హైదరాబాద్,డిసెంబర్23(తెలంగాణ వీణ):**

భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. హైదరాబాద్‌కు చెందిన 29 ఏళ్ల వెంకట దత్త సాయితో సింధు వివాహం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. రాజస్థాన్ ఉదయ్‌పూర్ వేదికగా జరిగిన ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు, పలువురు ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఇవి చూసిన అభిమానులు సింధు జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మంగళవారం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ ఏర్పాటు చేశారు.కాగా, సింధు పెళ్లి చేసుకున్న వెంకట దత్త సాయి.. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని ఆమె తండ్రి పీవీ రమణ స్వయంగా వెల్లడించిన విషయం తెలిసిందే. ఇక ఈనెల 14న వీరిద్దరి ఎంగేజ్మెంట్ కూడా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పీవీ సింధు, వెంకట దత్తసాయి రింగ్స్ మార్చుకున్నారు. ఎంగేజ్‌మెంట్ ఫొటోను సింధు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో షేర్ చేస్తూ? 'ఒకరి ప్రేమనకు దక్కిన సమయంలో.. తిరిగి మనం ప్రేమించాలి' అని క్యాప్షన్ ఇచ్చింది.ఆదివారం రాత్రి 11.20 గంటలకు రాజస్థాన్‌లోని ఉదయ్ సాగర్ లేక్‌లోని సుందరమైన రాఫెల్స్ హోటల్‌లో మూడుముళ్ల బంధంతో ఈ జంట ఒక్కటయ్యారు. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు, పలువురు ప్రముఖుల నడుమ వీరి పెళ్లి వేడుక జరిగింది. ఈ పెళ్ళికి కేంద్రసాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ హాజరయ్యారు. ఆయన నూతన వధూవరులను నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని దీవించారు. అందుకు సంబంధించిన ఫొటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు.

# పాత వీఆర్వోలకు సర్వేయర్ పోస్టులు ఇవ్వద్దని ఓయూలో నిరసన..

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఓయూలో ఇంజనీరింగ్ విద్యార్థుల ఆందోళన పాత వీఆర్వోలకు సర్వేయర్ పోస్టులు ఇవ్వద్దని నిరసన ఈ పోస్టులను పాత విఆర్వోలకు ఇవ్వడంతో ఇంజనీరింగ్ విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఈ పోస్టుల విషయంలో వెనక్కి తీసుకొని మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేసిన ఇంజనీరింగ్ విద్యార్థులు.....





# సహనాన్ని కోల్పోయా..క్షమించండి

## జాతీయ మీడియాకు సిపి సివి ఆనంద్ క్షమాపణలు

## ఎక్స్ వేదికగా వెల్లడించిన కమిషనర్

**హైదరాబాద్,డిసెంబర్23(తెలంగాణ వీణ):**

హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ క్షమాపణలు చెప్పారు. జాతీయ ÷ఖడియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు పోస్ట్ పెట్టారు. సంధ్య థియేటర్ ఘటనపై జాతీయ మీడియా ప్రశ్నలు అడిగినప్పుడు తాను సహనాన్ని కోల్పోయినట్లు తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద అసలేం జరిగిందో తెలుపుతూ నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ తాజాగా మీడియా సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. థియేటర్‌లో ఆరోజు ఏం జరిగిందో తెలుపుతూ కొన్ని వీడియోలను విడుదల చేశారు. ఈక్రమంలో మీడియా ఆయన్ను కొన్ని విషయాలపై ప్రశ్నించగా.. నేషనల్ మీడియా ఈ ఘటనకు మద్దతు ఇస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో అక్కడ ఉన్న కొందరు జర్నలిస్టులు ఈ ఆరోపణలను తప్పుపట్టారు. తాజాగా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు సీవీ ఆనంద్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. 'ఈ ఘటనపై విచారణ జరుగుతోంది. ప్రెస్‌మీట్‌లో రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో నేను కాస్త సహనాన్ని కోల్పోయాను. పరిస్థితులు ఎలా ఉన్నా సంయమనం పాటించాల్సి ఉంటుంది. నేను చేసింది పొరబాటుగా భావిస్తున్నాను. నేషనల్ మీడియాపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా. క్షమాపణలు కోరుతున్నా' అని తెలిపారు. మరోవైపు సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై మీడియా అడిగిన ప్రశ్నలకు సీపీ సమాధానమిచ్చారు. ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్‌ను ఆయన విడుదల చేశారు. ఇక ఈ ఘటనపై తాజాగా సినీ నటి, కాంగ్రెస్ నాయకురాలు మాజీ ఎంపీ విజయశాంతి స్పందించారు.

# 47 డ్రోన్లను కూల్చివేశాం: ఉక్రెయిన్

**న్యూఢిల్లీ,డిసెంబర్ 23 (తెలంగాణ వీణ):**

ఉక్రెయిన్ వైమానిక దళం కీలక ప్రకటన చేసింది. దేశవ్యాప్తంగా రష్యా ప్రయోగించిన 72 డ్రోన్లలో.. 47 డ్రోన్లను కూల్చివేసినట్లు ఉక్రెయిన్ ప్రకటించింది. టెలిగ్రామ్‌లో దీనిపై ఆ దేశ సైన్యం ప్రకటన చేసింది. తమ మిలిటరీ తొమ్మిది ప్రదేశాల్లో దాడుల్ని తిప్పికొట్టిందన్నారు. కీవ్ ప్రాంతంలో అనేక ప్రైవేటు ప్రదేశాలు, ఇండ్లు ధ్వంసమైనట్లు ఉక్రెయిన్ వైమానిక దళం పేర్కొన్నది. కెమిలిన్స్టికి ప్రాంతంలో ఓ వ్యక్తి గాయపడ్డాడు. విద్యుత్తు లైన్ దెబ్బతిన్నట్లు స్థానికులు చెబుతున్నారు. 25 డ్రోన్లు లక్ష్యాన్ని చేరుకోలేకపోయాయని ఉక్రెయిన్ తెలిపింది.

తెలంగాణ వీణ
జనరల్
24 మంగళవారం డిసెంబర్ 2024

## రెచ్చగొట్టే ప్రశ్నలతో సహనం కోల్పోయా

### క్షమించండంటూ సీపీ ఆనంద్ పోస్ట్

హైదరాబాద్, డిసెంబర్ 22 (తెలంగాణ వీణ):

జాతీయ మీడియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలకు గానూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ క్షమాపణలు చెప్పారు. సంధ్య థియేటర్ ఘటనపై నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో తాను సహనం కోల్పోయానని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా క్షమాపణలు చెబుతూ ట్వీట్ పెట్టారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై నిజనిజాలను వెల్లడించేందుకు ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రోజు థియేటర్ వద్ద ఏం జరిగిందో తెలిపే వీడియోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. ఈ క్రమంలో నేషనల్ మీడియాను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. సంధ్య థియేటర్ ఘటనకు జాతీయ మీడియా మద్దతు ఇస్తోందంటూ వ్యాఖ్యానించారు. సీపీ వ్యాఖ్యలను జర్నలిస్టులు తీవ్రంగా తప్పుబట్టారు. ఈ నేపథ్యంలో తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో సహనం కోల్పోయినట్లు వివరణ ఇచ్చారు. ఆ సమయంలో తాను కాస్త సంయమనం పాటించాల్సింది అన్నారు. తాను చేసింది పొరపాటుగా గుర్తించి.. నేషనల్ మీడియాపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటన్నట్లు తెలిపారు. ఈ మేరకు క్షమాపణలు చెప్పారు. సీపీ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.




## క్రిస్మస్‌ను అధికారికంగా నిర్వహించిన ఒకేఒక సీఎం కేసీఆర్

### ప్రతీ క్రిస్మస్ వేడకల్లో గిఫ్టులు - బీఆర్ఎస్ పాలనలో అన్ని మతాలకు ప్రాధాన్యం : హరీశ్‌రావు

మెదక్,డిసెంబర్ 22 (తెలంగాణ వీణ):

క్రిస్మస్‌ను అధికారికంగా నిర్వహించిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రతి క్రిస్మస్‌కు పేద క్రిస్టియన్లకు గిఫ్ట్ ఇచ్చారని చెప్పారు. గత తొమ్మిదన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు కేసీఆర్ ఏం చేశారు? ఎంత బాగా చూసుకున్నారో అందరికీ తెలుసన్నారు. మెదక్ చర్చి వందేండ్ల వేడుకల్లో హరీశ్ రావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మెదక్ చర్చి వందేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఇంత గొప్ప కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వందేండ్లుగా ఆసియాలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రంగా మెదక్ చర్చి వర్ధిల్లుతున్నదని చెప్పారు.కల్లోల జగతికి శాంతి సందేశం అందించిన కరుణామయుడి గొప్ప ప్రార్థనా మందిరంగా ప్రఖ్యాతి గాంచిందన్నారు. చర్చి నిర్మాణాన్ని ఇంగ్లాండ్‌కు చెందిన రెవరెండ్ చార్లెస్ వాకర్ ఫాస్నెట్ 1914లో ప్రారంభించారని, 1924 డిసెంబర్ 25న పూర్తయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి మనువడు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. 1914లో మెదక్ ప్రాంతంలో తీవ్ర కరువు ఉండేది. ప్రజలు ఆకలితో అలమటించేవారు.



చార్లెస్ వాకర్ ఫాస్నెట్ కరువుతో అల్లాడుతన్న ప్రజలను చూసి చలించారు. ఉచితంగా కాకుండా ప్రజలకు పని చూపి, వారి ఆకలి తీర్చాలని సంకల్పించారు. అలా వారిచేత ఏసుక్రీస్తు మందిరం నిర్మిస్తూ, వారి ఆకలిని తీర్చారు. చారిత్రాకమైన ఈ చర్చి మెదక్ జిల్లాలో ఉండటం మనకే కాదు, యావత్ తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వకారణం. కేసీఆర్ ప్రభుత్వం పోయి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయింది. గత తొమ్మిదన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు కేసీఆర్ గారు ఏం చేశారు? ఎంత బాగా చూసుకున్నారో అందరికీ తెలుసు. క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటించి, ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ ను అధికారికంగా జరిపిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్. క్రిస్మస్ డే మరుసటి రోజు జరుపుకునే బాక్సింగ్ డేను సెలవుగా ప్రకటించారు. అంటే డిసెంబర్ 25తో పాటు 26న కూడా ఘనంగా పండుగ జరుపుకునేలా రెండు రోజులు సెలువు ఇచ్చారు. ప్రతి క్రిస్మస్ పండుగ నాడు పేద క్రిస్టియన్లకు గిఫ్ట్ ఇచ్చారు. కేసీఆర్.. ఒక్క మతమని కాదు, హిందూ, ముస్లిం, క్రిస్టియన్, సిక్కు ఇలా అన్ని మతాలను సమానంగా గౌరవించి, వారు సంతోషంగా జీవించేలా చూశారు. అన్ని వర్గాలు బాగున్నాయి కాబట్టే హైదరాబాద్, తెలంగాణ భిన్నత్వంలో ఏకత్వం అనడానికి నిదర్శనంగా నిలుస్తున్నది. ఇది ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను. శాంతి, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళి ఆచరణీయం. ప్రజలందరికి సుఖ శాంతుల కలగాలని ఆ యేసును ప్రార్థిస్తున్నాను. మరొక్కసారి క్రిస్టియన్ సోదర సోదరీమణులకు శుభాంక్షలు తెలుపుతున్నాను.' అని హరీశ్ రావు అన్నారు.

## పీవీ నరసింహారావు తెలంగాణలో పుట్టడం మనకు గర్వకారణం : కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్ 22 (తెలంగాణ వీణ):

ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళు లర్పించారు. ఆర్థిక సంస్కరణలతో భారతదేశ ముఖచిత్రాన్ని మార్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమని చెప్పారు. గడ్డు కాలంలో దేశానికి ప్రధానిగా సేవలందించిన పీవీ.. ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని కాపాడారని, తన పాలనతో ఆధునిక భారతానికి బాటలు వేశారని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత.. తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహా రావు గారిని బీఆర్ఎస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని వెల్లడించారు. పీవీ నరసింహా రావు శత జయంతి



ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందని గుర్తుచేశారు. నెక్లెస్ రోడ్‌కి పీవీ మార్గ్ అని పేరు పెట్టిందని, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టిందని చెప్పారు. అంతే కాదు.. పీవీ నరసింహా రావుకి భారతరత్న ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం పంపించిందని తెలిపారు. వారి కూతురిని ఎమ్మెల్సీగా గౌరవించిందన్నారు. భారతరత్న పీవీ.. తెలంగాణ ఠీవి అని ఎక్స్ వేదిగా ట్వీట్ చేశారు.

## నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట

హైదరాబాద్,డిసెంబర్ 22 (తెలంగాణ వీణ):



బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. బోంరాస్‌పేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. లగచర్ల దాడి ఘటనలో అరెస్టయిన నరేందర్ రెడ్డి ఇప్పటికే బెయిల్‌పై బయటికి వచ్చారు. అయితే లగచర్ల దాడి ఘటన కంటే ముందే ఆయనపై బోంరాస్ పేట పోలీసులు మరో కేసు నమోదు చేశారు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ నరేందర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. సోమవారం ఉదయం విచారణ చేపట్టిన ధర్మాసనం ఆయనకు ముందస్టు బెయిల్ మంజూరు చేసింది. విచారణకు సహకరించాలని, రూ.25 వేల సొంత పూచికత్తు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతి సోమవారం పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని ఆదేశించింది.

## పివి తెలుగువాడు కావడం అదృష్టం

### వర్ధంతి సందర్భంగా భట్టి నివాళి

హైదరాబాద్,డిసెంబర్23(తెలంగాణ వీణ):

భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెలంగాణ రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ నెరక్లెస్ రోడ్‌లోని పీవీ ఘాట్ వద్ద భట్టి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం పీవీ నరసింహారావు అనేక నిధులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇక, పీవీ భూ సంస్కరణల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదన్నారు. దేశంలో విద్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు పీవీ అద్భుతమైన ప్రణాళికలు రూపొందించారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంతో పోటీ పడే విధంగా పీవీ కృషి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న అనేక నిర్ణయాలను పీవీ అమలు చేశారని అన్నారు. ప్రస్తుత రాజకీయ నాయకులు పీవీ చూపించిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

## నో డిటెన్షన్ విధానం ఎత్తివేత

### కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,డిసెంబర్23(తెలంగాణ వీణ):

నో డిటెన్షన్ విధాన్నాన్ని ఎత్తివేస్తూ..పాఠశాల విద్యకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేసింది. దీంతో ఇకపై వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని 5, 8 తరగతుల విద్యార్థులు మళ్లీ అదే తరగతిలో చదవాల్సిఉంటుంది. విద్యాహక్కు చట్టం- 2019కు చేసిన సవరణ ప్రకారం దేశ వ్యాప్తంగా 16 రాష్ట్రాలు అందులో తెలుగు రాష్ట్రాలు మినహా, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఇప్పటికే ఈ రెండు తరగతులకు నో డిటెన్షన్ విధానాన్ని తొలగించాయని కేంద్రం పేర్కొంది. గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం.. పరీక్షల్లో విద్యార్థి పైతరగతులకు ప్రమోట్ కావడంలో విఫలమైతే.. మళ్లీ పరీక్ష రాసేందుకు కొంత సమయం ఇస్తారు. ఫలితాల ప్రకటన తేదీకి రెండు నెలల్లోపే మళ్లీ పరీక్ష నిర్వహిస్తారు. ఒకవేళ రీ-ఎగ్జామ్‌లోనూ ఫెయిల్ అయితే.. సదరు విద్యార్థులు మళ్లీ ఆయా తరగతుల్లోనే చదవాల్సి ఉంటుంది. ప్రాథమికోన్నత విద్య పూర్తయినంత వరకు ఏ విద్యార్థినీ బహిష్కరించరాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నోటిఫికేషన్ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని దాదాపు 3వేల కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక్ పాఠశాలలకు వర్తిస్తుందని కేంద్ర విద్యాశాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. పాఠశాల విద్య రాష్ట్ర జాబితాలోని అంశం గనక ఈ విషయంలో ఆయా రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవచ్చు. ఇప్పటికే 16 రాష్ట్రాలు ఢిల్లీ సహా రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఈ రెండు తరగతుల విద్యార్థులకు నో డిటెన్షన్ పాలసీని రద్దు చేశాయని సదరు అధికారి పేర్కొన్నారు. హరియాణా, పుదుచ్చేరి ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. మిగతా రాష్ట్రాలు మాత్రం ఈ విధానాన్నే కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు అధికారి తెలిపారు.

## అమెరికాలో అనుమానాస్పదస్థితిలో విద్యార్థి మృతి

హైదరాబాద్, డిసెంబర్ 22 (తెలంగాణ వీణ):

అమెరికాలో ఉన్నత చదువులు, ఉద్యోగావకాశాల కోసం యూఎస్ వెళ్లిన పలువురు విద్యార్థులు అక్కడ జరిగిన ప్రమాదాల్లో మరణిస్తున్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం మాదన్నపేటకు చెందిన 25 ఏళ్ల బండి వంశీ గతేడాది జులైలో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అక్కడ మిన్నెసోటాలో పార్ట్‌టైం జాబ్ చేస్తూ.. ఎంఎస్ చదువుతున్నాడు. అయితే, అతడు ఆదివారం తాను ఉంటున్న అపార్ట్‌మెంట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కారులో శవమై కనిపించాడు. అదే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న హన్మకొండ జిల్లాకు చెందిన యువకులు ఆదివారం ఉదయం వంశీ మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వంశీ మృతితో మాదన్నపేట గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుమారుడి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



## శ్రీశైలంలో అన్యమత ప్రచారాలు నిషేధం

శ్రీశైలం,డిసెంబర్ 22 (తెలంగాణ వీణ):

దేవదాయశాఖ నిబంధనల మేరకు శ్రీశైలక్షేత్ర పరిధిలో అన్యమత ప్రచారం, అన్యమతాలకు సంబంధించిన కార్యకలాపాలు, అన్యమత చిహ్నాలు ప్రదర్శించడంపై నిషేధం విధించినట్లు దేవస్థానం అధికారులు పేర్కొన్నారు. అన్యమత సూక్తులను, చిహ్నాలను, బోధనలను, అన్యమతానికి సంబంధించిన ఫొటోలను కలిగి ఉన్న వాహనాలు కూడా క్షేత్రపరిధిలోకి అనుమతించబడవని అధికారులు హెచ్చరించారు. క్షేత్రపరిధిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్యమత ప్రచారం, అన్యమత కార్యక్రమాలకు సహకరించడం కూడా చట్టం ప్రకారం శిక్షార్హమేనని స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించి, విరుద్ధంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





## భారతీయ రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్

### వందే భారత్ రైలు త్వరలో స్లీపర్ కోచ్‌లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 (తెలంగాణ వీణ):

భారతీయ రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్ చెప్పింది. లోడెడ్ సిమ్యులేషన్ ట్రయల్స్ కోసం కోచ్‌లను ఐసీఎఫ్ చెన్నైకి పంపినట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ట్రయల్ తర్వాత రైళ్లు వివిధ నగరాల మధ్య రాకపోకలు సాగిస్తాయన్నారు. భారతదేశపు తొలి స్లీపర్ వందే భారత్ రైలు త్వరలో ట్రయల్ రన్ మొదలవనున్నది. అయితే, ట్రయల్ రన్ పూర్తయ్యేందుకు దాదాపు రెండునెలల సమయం పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం తొలి రైలు ఏ మార్గంలో నడుస్తుందనే చర్చ సాగుతున్నది. దేశంలోని వివిధ రైల్వే జోన్ల నుంచి రైల్వేబోర్డుకు భారీగానే ప్రతిపాదనలు వచ్చినట్లు రైల్వేవర్గాలు పేర్కొన్నాయి. ప్రధానంగా బెంగళూరు, ఢిల్లీ, ముంబయి నుంచి ప్రారంభించేందుకు ఎక్కువగా అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయంలో త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం వందే భారత్ స్లీపర్ రైలు చార్జీలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో సమానంగా ఉంటాయని రైల్వేశాఖ మంత్రి ఇప్పటికే స్పష్టం చేశారు.



# ఆర్థిక రంగాలను బలోపేతం చేసిన మహోన్నతుడు పీవీ : హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్ 22 (తెలంగాణ వీణ):**

ఆర్థిక రంగాలను బలోపేతం చేసి నూతన శకాన్ని ప్రారంభించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా హరీశ్ రావు నివాళులర్పించారు. భారత రాజకీయ, ఆర్థిక రంగాలను కొత్త గమ్యాలకు తీసుకెళ్లిన మహోన్నత నాయకుడని చెప్పారు. ఆయన చూపిన దారే నేటి అభివృద్ధి పునాది అని వెల్లడించారు. పీవీ నరసింహారావు సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగుదామని కోరుకుంటున్నాని చెప్పారు. 'తెలంగాణ ముద్దుబిడ్డ, భారత రత్న, బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు గారి వర్ధంతి సందర్భంగా నివాళి. భారతదేశ రాజకీయ, ఆర్థిక రంగాలను కొత్త గమ్యాలకు తీసుకెళ్లిన మహోన్నత నాయకుడు. ఆయన చూపిన దారే నేటి అభివృద్ధి పునాది. పీవీ గారి సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగుదామని కోరుకుంటున్నాను.' అంటూ ట్వీట్ చేశారు.



# మంచు గుప్పిట్లో జమ్ముకశ్మీర్

## అత్యంత కనిష్టస్థాయికి ఉష్ణోగ్రతలు

భూతల స్వర్గం జమ్ముకశ్మీర్ మంచు గుప్పిట్లో చిక్కుకుంది. దీంతో పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు అత్యంత కనిష్ట స్థాయికి పడిపోయాయి. కొన్ని ఏరియాల్లో అయితే మైనస్ డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పతనమయ్యాయి. దాంతో అక్కడి సరస్సులు, కొలనుల్లోని నీరు గడ్డకట్టింది. చలి తీవ్రతకు ప్రజలు గజగజ వణికిపోతున్నారు.జమ్ముకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కశ్మీర్ వ్యాలీలో కనిష్ట ఉష్ణోగ్రతలు మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా గరిష్ఠ ఉష్ణోగ్రతలు 7 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. అందాల శ్రీనగర్‌లో ఉష్ణోగ్రతలు మైనస్ 4.6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. అనంత్‌నాగ్‌లో మైనస్ 10.5 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు 1 నుంచి 2 డిగ్రీల సెల్సియస్ మేర స్వల్పంగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఆ తర్వాత డిసెంబర్ 26 వరకు 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ వరకూ తగ్గే అవకాశం ఉందని పేర్కొంది. ఏకాంత ప్రాంతాల్లో చలిగాలులు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. ఐఎండీ డేటా ప్రకారం.. షోపియాన్‌లో మైనస్ 10.4 డిగ్రీల సెల్సియస్, పుల్వామాలో మైనస్ 10.3 డిగ్రీల సెల్సియస్, లార్నూలో మైనస్ 9.3 డిగ్రీల సెల్సియస్, ఖుద్వానీలో మైనస్ 9.0 డిగ్రీల సెల్సియస్, సోనామార్గ్‌లో మైనస్ 8.8 డిగ్రీల సెల్సియస్, ప్రసిద్ధ పర్యాటక కేంద్రం పహల్గామ్‌లో కనిష్టంగా మైనస్ 8.6 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బుద్గాం, ఖాజిగుండ్‌లో వరుసగా మైనస్ 8.3 డిగ్రీల సెల్సియస్, మైనస్ 8.2 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో కశ్మీర్ వ్యాలీ అంతటా చలి తీవ్రత పెరిగింది. అక్కడి సరస్సులు, కొలనుల్లోని నీరు గడ్డకట్టింది. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో పర్యాటక ప్రాంతమైన దాల్ సరస్సులో చలి తీవ్రతకు నీరు గడ్డకట్టింది. ఈ చలికి సందర్శకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మొత్తంగా అందాల శ్రీనగర్ చలి గుప్పిట్లో వణుకుతోంది.



GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండె విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# అల్లుఅర్జున్ ఇంటి దాడిలో కేసులో నిందితులకు బెయిల్ మంజూరు

**హైదరాబాద్, డిసెంబర్ 22 (తెలంగాణ వీణ):**

స్టార్ హీరో అల్లు అర్జున్ ఇంటిపై దాడి కేసులో నిందితులకు కోర్టు బెయిల్ విధించింది. శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి అల్లు అర్జున్‌పై విమర్శలు చేయడం, తన వ్యక్తిత్వంపై దుష్ప్రచారం జరుగుతున్నదని అల్లు అర్జున్ ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆదివారం మరోసారి ఉద్రిక్తత పరిస్థితి తలెత్తిన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్‌లోని అల్లు అర్జున్ ఇంటిపై 10 మంది యువకులు దాడి చేశారు. గేట్లను తోసుకుంటూ ఇంట్లోకి వెళ్లేందుకు యత్నించారు. అడ్డుకున్న సిబ్బందిని చితకబాదారు. ఆవరణలోని పూలకుండీలను ధ్వంసం చేశారు. అల్లు అర్జున్ ఖబర్దార్ అంటూ నినాదాలు చేశారు. అల్లు అర్జున్ సిబ్బంది ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడికి వచ్చి యువకులను అరెస్ట్ చేశారు. అల్లు అరవింద్ మేనేజర్ కాంతారావు ఫిర్యాదు మేరకు కేసు బీఎన్ఎస్ 331(5), 190, 191(2), 324(2), 292, 126(2), 131 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. ఓయూ జేఏసీ నేతలుగా చెప్పుకున్న వారిని చౌటుప్పల్‌కు చెందిన నాగరాజ్, యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన నగేశ్, కొడంగల్ నియోజక వర్గానికి చెందిన రెడ్డి శ్రీనివాస్, మోహన్, చర్లపల్లికి చెందిన ప్రేమ్‌కుమార్, షాద్‌నగర్‌కు చెందిన ప్రకాశ్‌గా గుర్తించారు. కాగా, సోమవారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీసులు నిందులను వనస్థలి పురంలోని జడ్జి నివాసంలో హాజరుపరిచారు. దీంతో వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. రూ.10 వేల చొప్పున ఒక్కొక్కరు రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించారు.



**ఓయూ జేఏసీ నేతలు కాదు.. దాడికి పాల్పడిన వారు**

ఓయూ జేఏసీ పేరుతో ప్లకార్డులు ప్రదర్శించారు. కానీ వాళ్లు ఓయూ జేఏసీ నేతలు కాదని పోలీసులు స్పష్టంచేశారు. దాడిలో కీలకపాత్ర పోషించిన రెడ్డి శ్రీనివాస్ కొడంగల్ నియోజకవర్గానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుర్తించారు. 2019లో కాంగ్రెస్ నుంచి జడ్పీటీసీగా కూడా పోటీ చేశాడని, అతడు సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డికి అత్యంత సన్నిహితంగా వ్యవహరిస్తుంటాడని తెలుస్తున్నది. మిగిలిన యువకులు కూడా కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా పని చేస్తున్నారని సమాచారం. మరోవైపు దాడిలో పాల్గొన్న రెడ్డి శ్రీనివాస్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. మళ్లీ 1500మందితో వచ్చి దాడి చేస్తామని ఆ వీడియోలో హెచ్చరించాడు.



# టిక్కెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోలు

## సిఎం రేవంత్ నిర్ణయాన్ని స్వాగించిన ఎగ్జిబిటర్స్

## సింగిల్ స్క్రీన్ బతకాలంటే ఇది మంచి నిర్ణయం

## అత్యవసర సమావేశంలో పలు అంశాలపై చర్చ

**హైదరాబాద్,డిసెంబర్23(తెలంగాణ వీణ):**

ఒక్కో సినిమాకు ఒక్కోరకంగా టికెట్ ధరలు పెంచడం వల్ల సగటు ప్రేక్షకుడు ఇబ్బంది పడుతున్నాడని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ అభిప్రాయపడింది. పెంచిన టికెట్ రేట్ల భారం మొత్తం ప్రేక్షకుడి మీదే పడుతోంది. ఏడాదిలో 80శాతం మిడిల్ బడ్జెట్ సినిమాలు వస్తున్నాయి. పెద్ద బడ్జెట్ సినిమాలకు టికెట్ రేట్లు పెంచడం వల్ల ప్రేక్షకుడు ఆ నెలలో ఆ సినిమా చూసి మరో దానికి వెళ్లడం లేదు. దీంతో చిన్న, మిడ్ రేంజ్ సినిమాలు దెబ్బ తింటున్నాయని అభిప్రాయపడ్డారు. బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇచ్చేది లేదని తెలంగాణ సర్కారు నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో సోమవారం ఎగ్జిబిటర్స్ సమావేశం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని ఈ సమావేశంలో పాల్గొన్న ఏపీ ఎగ్జిబిటర్లు కూడా స్వాగతించారు. ఏపీ ప్రభుత్వం కూడా దీనిపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. సందర్భంగా పలు అంశాలపై చర్చ జరిగింది. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అనే అంశాలను పంచుకున్నారు. 'కొత్త సినిమా విడుదలైన రెండు, మూడు రోజులు అభిమానులు, కాలేజ్ స్టూడెంట్స్, యువత, మాస్ ఎక్కువగా చూస్తారు. టికెట్ ధరలు పెంచి, వారి నుంచి అత్యధిక వసూళ్లు చేయడం బాధాకరంగా ఉంది. అన్ని సినిమాలకు నిర్ణీత మొత్తంలోనే టికెట్ ధరలు ఉండేలా చూడాలని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఛైర్మన్ దిల్‌రాజును కోరాం. ఈ క్రమంలో సీఎం రేవంత్, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రీమియర్ షోల పేరిట రూ.1200 టికెట్ ధర పెడితే, అదే ధర ఉంటుందని చాలా మంది అనుకుంటున్నారు. ఇటీవల విడుదలైన 'పుష్ప' విషయంలోనూ అనేక రకాలుగా ధరలు నిర్ణయించారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని కొంతమంది ఆంధ్రా ఎగ్జిబిటర్లు, నిర్మాతలు స్వాగతించారు. ఇది సింగిల్ స్క్రీన్ థియేటర్‌లకు మరో నాలుగేళ్ల పాటు ప్రాణం పోసినట్లు అయింది. ఎక్కువ మంది ప్రేక్షకులు సినిమా చూసి డబ్బులు రావాలనుకోవాలని కానీ, తక్కువ ప్రేక్షకులతో ఎక్కువ డబ్బులు వసూలు చేయలన్న నిర్మాతల నిర్ణయం సరైనది కాదని అన్నారు. 'బెనిఫిట్ షోలు, రేట్లు పెంచవద్దని మేం డిమాండ్ చేస్తున్నాం. సినిమా నిర్మాణ ఖర్చు ఎక్కువ అయిందని రేట్లు పెంచుతున్నట్లు నిర్మాతలు చెబుతున్నారు. కానీ, థియేటర్‌లో ఆక్యుపెన్సీ తగ్గుతోంది. ఏపీ ప్రభుత్వానికి కూడా వినతి పత్రం ఇచ్చాం. బెనిఫిట్ షోలకు అధిక రేట్లు వద్దని కోరాం. తెలంగాణ నిర్ణయాన్ని ఏపీ ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకొస్తామని అన్నారు. 'టికెట్ ధరల పెంపు, ప్రస్తుతం తారస్థాయికి చేరింది. రూ.1000 టికెట్ ధర అని చెప్పడంతో ప్రేక్షకుడు ముందుగానే సినిమాకు వెళ్లే యోచన చేయడం లేదు. రేటు తక్కువ ఉంటే, ప్రేక్షకులు బాగా వస్తారు. అమెరికా, చైనాలతో పోలిస్తే, భారత్‌లో సినిమా స్క్రీన్‌లు తగ్గిపోతున్నాయి. అమెరికాలో ముగ్గురు కలిసి సినిమా చూడాలంటే సుమారు 50 డాలర్లు ఖర్చవుతుందనుకుందాం. వారి సగటు వేతనం 5వేల డాలర్లు అనుకుంటే, అందులో ఒకశాతం మాత్రమే. కానీ, ఇక్కడ పరిస్థితి వేరుగా ఉంది. ఒక మధ్య తరగతి వ్యక్తి సగటు జీతం రూ.25వేలు అనుకుందాం. సినిమా చూడటానికి నలుగురున్న కుటుంబం వెళ్తే, రూ.1000 నుంచి రూ.1500 అవుతోంది. అంటే, జీతంలో ఐదారుశాతం సినిమా చూసినందుకు అయిపోతోంది. ఇక డబ్బులు ఉండటం లేదు. దీంతో చిన్న సినిమాలు చూడటానికి వాళ్లు థియేటర్‌కు రావటం లేదు. 'నిర్మాతలను మేం కోరేది ఒక్కటే.. ప్రేక్షకులు రెండు రకాలు.. డబ్బులున్న వాళ్లు మల్టీప్లెక్స్‌లో చూస్తారు. అక్కడి సౌకర్యాలకు అనుగుణంగా ధరలు పెంచుకోండి. మధ్యతరగతి వాళ్లు సింగిల్ స్క్రీన్‌లకు వస్తారు. ఇక్కడ టికెట్ ధర రూ.500 పెడితే ఎవరూ రావటం లేదు. పెంచిన టికెట్ ధరకు సరిపడా సౌకర్యాలు మా దగ్గర లేవు. దీంతో ప్రేక్షకులు తిట్టుకుంటున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సింగిల్ స్క్రీన్ థియేటర్ల వాళ్లు సంతోషపడే నిర్ణయం తీసుకున్నారు' అని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు.

# సిఎం రేవంత్‌తో భేటీ కానున్న సినీ ప్రముఖులు

## తాజా పరిణామాల నేపథ్యంలో పలు అంశాలపై చర్చ

## దిల్ రాజు అమెరికా నుంచి వచ్చాక భేటీ ఖరారు

## నిర్మాత నాగవంశీ వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్23(తెలంగాణ వీణ):**

సంధ్య థియేటర్ ఘటన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసే ఆలోచనలో తెలుగు సినీ ప్రముఖులు ఉన్నట్లు నిర్మాత నాగవంశీ తెలిపారు. రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్' మూవీ ప్రచారంలో భాగంగా అమెరికాలో ఉన్న నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు హైదరాబాద్‌కు తిరిగి వచ్చాక సీఎంను కలుస్తామని చెప్పారు. టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోలపై చర్చిస్తామని నాగవంశీ తెలిపారు. బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డాకు మహారాజ్' సితార ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నాగవంశీ ఈ మూవీని నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈక్రమంలో సోమవారం చిత్ర దర్శకుడు బాబీ, నిర్మాత నాగవంశీ విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో సీఎంను కలిసే యోచనలో ఉన్నట్లు తెలిపారు. సంధ్య థియేటర్ ఘటన తర్వాత ఈ మూవీ విషయంలో ఏమైనా జాగ్రత్తలు తీసుకుంటున్నారా? అని అడగ్గా.. 'ఆ నిమిషంలో జరిగే దాన్ని ఎవరూ ఆపలేరు. ఈసారి నుంచి ఇంకాస్త జాగ్రత్తలు తీసుకుంటాం. ఒక సినిమా ఎన్నో థియేటర్‌లలో రిలీజ్ అవుతుంది. ప్రతిచోటా మేం ఫాలోఅప్ చేయలేం కదా.. ఒక వేళ అలా ఫాలోఅప్ చేస్తామని చెప్పినా అది నమ్మశక్యంగా ఉంటుందా? మా పరిధిలో ఉన్నంతవరకూ తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం. ఇటీవల జరిగిన ఘటనలు మరోసారి జరగకుండా చూసుకోవడానికి ప్రయత్నిస్తాం' అని సమాధానమిచ్చారు. అలాగే, ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్‌కు షిఫ్ట్ అవుతుందని టాక్ వినిపిస్తోంది కదా? దానిపై మీ సమాధానం ఏంటి అని అడగ్గా, 'నేను చాలా డబ్బులు పెట్టి హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకున్నా. మరో ప్రాంతానికి ఎందుకు వెళ్తాను. ఇండస్ట్రీకి ఏపీ ప్రభుత్వం నుంచి ఎప్పుడూ సపోర్ట్ ఉంటుందని పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి చెబుతూనే ఉన్నారు.




అప్పటినుంచి రిలీజ్ అయిన సినిమాలకు కూడా సపోర్ట్ ఇస్తూనే ఉన్నారు' అని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన.. దాని తదనంతర పరిణామాలు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో హాట్‌టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో కొత్త సినిమాలకు టికెట్ రేట్లు పెంచేది లేదని, బెనిఫిట్ షోలకూ అనుమతి ఇవ్వమని తెలంగాణ సర్కారు ప్రకటించడంతో చిత్ర పరిశ్రమ వర్గాలు ఒక్కసారిగా షాకయ్యాయి. మరో 20 రోజుల్లో సంక్రాంతి సందర్భంగా వరుస సినిమాలు బాక్సాఫీస్‌కు క్యూ కడుతున్నాయి. ఇందులో భారీ బడ్జెట్, అగ్ర కథానాయకుల సినిమాలు ఉండటంతో వాటి వసూళ్లపై తీవ్ర ప్రభావం పడనుంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్‌రాజు నిర్మించిన 'గేమ్ ఛేంజర్', 'సంక్రాంతికి వస్తున్నాం'లతో పాటు, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ నిర్మిస్తున్న 'డాకు మహారాజ్' కూడా సంక్రాంతికే విడుదల కానుంది. 'పుష్ప2'కు ఇచ్చినట్లే వీటికి కూడా ప్రీమియర్ షోలు, టికెట్‌రేట్ల పెంపు ఉంటుందని అంతా అనుకున్నారు. కానీ, సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన మొత్తం పరిస్థితులనే మార్చేసింది. సినిమాలకు సంక్రాంతి సీజన్ ఎంతో కీలకం. అగ్ర కథానాయకుడి నుంచి, చిన్న హీరో వరకూ కుదిరితే తమ మూవీని ముగ్గుల పండగకు తీసుకొద్దామని అనుకుంటారు. తెలంగాణ సర్కారు తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో సీఎం రేవంత్‌నే నేరుగా కలిసి, చిత్ర పరిశ్రమకు కలిగే నష్టాన్ని వివరించనున్నట్లు తెలుస్తోంది.

# టీమిండియాకు ఎంపికైన తనుష్ కోటియన్



ముంబై ఆల్‌రౌండర్ తనుష్ కోటియన్ టీమిండియాకు ఎంపికయ్యాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం ప్రస్తుతం టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూడు టెస్ట్‌లు ముగియగా ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచి 1-1తో సమంగా నిలిచాయి. మూడో టెస్ట్ వర్షం కారణంగా డ్రా అయింది. మూడో టెస్ట్ అనంతరం టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అనూహ్యంగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. రిటైర్మెంట్ ప్రకటించిన మరుసటి రోజు అశ్విన్ స్వదేశం వచ్చాడు. దాంతో అతని స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ అయిన తనుష్ కోటియన్‌ను చివరి రెండు టెస్ట్‌లకు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. మెల్ బోర్న్ వేదికగా డిసెంబర్ 26 నుంచి ప్రారంభమయ్యే నాలుగో టెస్ట్‌తో పాటు జనవరి 3 నుంచి సిడ్నీ వేదికగా జరిగే చివరి టెస్ట్‌కు తనుష్ కోటియన్ భారత జట్టుకు అందుబాటులో ఉండనున్నాడు. ఆఫ్ స్పిన్నర్ అయిన 26 ఏళ్ల తనుష్ కోటియన్ ముంబై తరఫున దేశవాళీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు. ప్రతిష్టాత్మక వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా అహ్మదాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై తరఫున తనుష్ కోటియన్ మెరుగైన ప్రదర్శన కనబర్చాడు. 10 ఓవర్లు బౌలింగ్ చేసి 38 పరుగులే ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. అశ్విన్ తరహాలో ఆఫ్ స్పిన్ వేయడంతో పాటు లోయరార్డర్‌లో బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఉండటం తనుష్ కోటియన్‌కు కలిసొచ్చే అంశం. ప్రస్తుతం ఆసీస్ పర్యటనలో ఉన్న టీమిండియా సీనియర్ స్పిన్నర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లతో కూడిన స్పిన్ విభాగంలో తనుష్ కోటియన్ భాగం కానున్నాడు. ఇప్పటి వరకు 33 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన తనుష్ కోటియన్ 101 వికెట్లు పడగొట్టాడు. ఇందులో మూడు సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. బ్యాటర్‌గా రెండు శతకాలతో పాటు 13 హాఫ్ సెంచరీలతో 1525 పరుగులు చేశాడు. గత ఐపీఎల్ 2024 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహించిన తనుష్ కోటియన్.. ఈ సీజన్‌లో మాత్రం అన్‌సోల్డ్‌గా నిలిచాడు. అయితే తనుష్ కోటియన్ ఎంపికపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు..

## ఫోర్లు, సిక్సర్లతో రుతురాజ్ గైక్వాడ్ విలయతాండవం

భారత క్రికెట్‌లో లిస్ట్ ఏ ఫార్మాట్‌లో విజయ్ హజారే ట్రోఫీ అతిపెద్ద టోర్నమెంట్.. ఈ టోర్నీ ద్వారానే భారత వన్డే జట్టులో చోటు దక్కించుకుంటూ ఉంటారు. 38 జట్ల మధ్య జరుగుతున్న ఈ టోర్నీని క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా తిలకిస్తున్నారు. సోమవారం మహారాష్ట్ర, సర్వీసెస్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఓ ఇన్నింగ్స్ అందరినీ అవ్వాక్కైయేలా చేసింది. ఈ ఇన్నింగ్స్ ఆడింది.. మహారాష్ట్ర జట్టు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్.. ఈ మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ ఫోర్లు, సిక్సర్లతో విలయతాండవం చేశాడు. తన కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఇరు జట్ల మధ్య జరుగుతున్న ఈ మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. బౌలర్లు అతని నిర్ణయం సరైనదని నిరూపించారు. తొలుత బ్యాటింగ్ చేసిన సర్వీసెస్ జట్టు 48 ఓవర్లు మాత్రమే ఆడి 204 పరుగులకు ఆలౌటైంది. సర్వీసెస్ తరఫున కెప్టెన్ మోహిత్ అహ్లావత్ అత్యధికంగా 61 పరుగులు చేశాడు.

# విషమించిన వినోద్ కాంబ్లీ ఆరోగ్యం

టీమిండియా మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఆరోగ్యం మళ్లీ విషమించింది. గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయనను శనివారం రాత్రి కుటుంబ సభ్యులు మళ్లీ ఆసుపత్రిలో చేర్పించారు. థానేలోని ఆకృతి ఆసుపత్రిలో చేరిన వినోద్ కాంబ్లీ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం కఠింగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవలే తన చిన్ననాటి సచిన్ టెండూల్కర్‌ను కలుసుకున్న 52 ఏళ్ల వినోద్ కాంబ్లీ.. అతని అపార్థం చేసుకున్నానని మీడియాకు తెలిపారు. తమ కోచ్ రమాకాంత్ అచ్రేకర్ మెమోరియల్ కార్యక్రమంలో సచిన్‌ను కాంబ్లీ కలుసుకున్నారు. ఈ ఈవెంట్‌లో కాంబ్లీ వీల్‌చైర్‌లో కనిపించడంతో అభిమానులు, సహచర ఆటగాళ్లు ఆందోళనకు గురయ్యారు. కాంబ్లీ తీవ్ర అనారోగ్యానికి గురవ్వడం ఇదే తొలి సారి కాదు. గతంలో ఆయన అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. కానీ ఈసారి ఆయనకు ఆర్థిక సాయం చేసేందుకు 1983 వరల్డ్ కప్ జట్టు సభ్యులు ముందుకు వచ్చారు. అయితే ఇందుకు వారు ఓ కండిషన్ పెట్టారు. తాగుడు మానేసి రిహాబిలిటేషన్ సెంటర్‌కు వెళ్తానంటేనే సాయం చేస్తామని చెప్పారు. అందుకు కాంబ్లీ అంగీకరించాడు. తనకు వచ్చే పెన్షన్‌తో కాలం వెల్లదీస్తున్నానని, తన కుటుంబ సభ్యులు ఎంతో చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అజయ్ జడేజా తనకు మంచి మిత్రుడని, ఇటీవల తనకు చూడడానికి కూడా వచ్చాడని, 'కమాన్ గెటప్' అంటూ తనను ఉత్సాహపరిచాడని కాంబ్లీ గుర్తుచేసుకున్నారు. ఆలస్యంగానైనా చాలా మంది ఇప్పుడు తనను చూడడానికి వస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. బీసీసీఐ కూడా తనకు అండగా నిలుస్తుందని , అబెయ్ కురువిల్ల (మాజీ ఇండియన్ పేసర్) కూడా బీసీసీఐతో ఉన్నారని, తనతోనూ, తన భార్యతోనూ ఆయన ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నారని కాంబ్లీ చెప్పుకొచ్చారు. సచిన్ తనకు ఎప్పుడూ ఏమీ చేయలేదని అపార్థం చేసుకున్నానని చెప్పారు. గతంలో తనకు జరిగిన రెండు సర్జరీలకు సచినే సాయం చేశాడనే విషయం తర్వాత తెలిసిందన్నారు. తమ స్నేహం ఎప్పటిలాగే ఉందని చెప్పుకొచ్చారు.



# అద్భుతమైన ఫామ్‌లో ఉన్న బుమ్రా




బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఇప్పటివరకు అందరి వాదనలు తప్పని టీమిండియా నిరూపించి సిరీస్‌ను 1-1తో సమంగా ఉంచుకుంది. ఈ సిరీస్‌లో మూడు టెస్టు మ్యాచ్‌లు పూర్తయినా ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టు ఆధిక్యం సాధించలేకపోయింది. దీనికి అతిపెద్ద కారణం టీమ్ ఇండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా. అతను ఆస్ట్రేలియాను దాదాపు ఒంటరిగా ఎదుర్కొన్నాడు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు బుమ్రా అత్యధిక వికెట్లు పడగొట్టాడు. ఇప్పుడు అతను మెల్‌బోర్న్‌లో జరిగే నాల్గవ టెస్ట్ మ్యాచ్‌లో తన పాత రికార్డును మార్చగలడు. ఒక సంవత్సరంలో 80 వికెట్లకు పైగా తీసిన రికార్డ్ బుమ్రా ఖాతాలో చేరింది. బాక్సింగ్ డే టెస్ట్ మ్యాచ్ డిసెంబర్ 26 నుంచి మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రారంభం కానుంది. టెస్టు సిరీస్ గమనాన్ని నిర్ణయించడంలో ఈ మ్యాచ్ కీలక పాత్ర పోషిస్తుంది. స్వదేశంలో న్యూజిలాండ్‌తో వైట్‌వాష్‌కు గురైన అవమానాన్ని ఎదుర్కొని ఈ టూర్‌కు వచ్చిన టీమిండియా ఇప్పటివరకు ఊహించిన దానికంటే మెరుగైన ప్రదర్శన కనబరిచింది. ఇందులో హీరోగా బుమ్రా నిలిచాడు. బుమ్రా విధ్వంసక బౌలింగ్‌తో సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లోనే ఆధిక్యం సాధించి ఆస్ట్రేలియాకు షాకిచ్చాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియా బలమైన పునరాగమనం చేసినా ప్రస్తుతం సిరీస్ సమమైంది. మెల్‌బోర్న్ టెస్టులో బుమ్రా కనీసం 3 వికెట్లు తీస్తే, తొలిసారిగా ఏడాదిలో 80 అంతర్జాతీయ వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాది మొత్తం మూడు ఫార్మాట్లలో కలిపి 32 ఇన్నింగ్స్‌ల్లో బుమ్రా మొత్తం 77 వికెట్లు తీశాడు. అంతకుముందు 2018లో, అతను 39 ఇన్నింగ్స్‌లలో 78 వికెట్లు తీసుకున్నాడు. ఇది ఇప్పటి వరకు అతని అత్యుత్తమ ప్రదర్శనగా మారింది. ఈ ఏడాది టెస్టుల్లో బుమ్రా 24 ఇన్నింగ్స్‌ల్లో 62 వికెట్లు తీయగా, 8 టీ20 ఇన్నింగ్స్‌ల్లో 15 వికెట్లు తీశాడు. మెల్‌బోర్న్ టెస్టులో బుమ్రా కనీసం 3 వికెట్లు తీస్తే, తొలిసారిగా ఏడాదిలో 80 అంతర్జాతీయ వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాది మొత్తం మూడు ఫార్మాట్లలో కలిపి 32 ఇన్నింగ్స్‌ల్లో బుమ్రా మొత్తం 77 వికెట్లు తీశాడు. అంతకుముందు 2018లో, అతను 39 ఇన్నింగ్స్‌లలో 78 వికెట్లు తీసుకున్నాడు. ఇది ఇప్పటి వరకు అతని అత్యుత్తమ ప్రదర్శనగా మారింది. ఈ ఏడాది టెస్టుల్లో బుమ్రా 24 ఇన్నింగ్స్‌ల్లో 62 వికెట్లు తీయగా, 8 టీ20 ఇన్నింగ్స్‌ల్లో 15 వికెట్లు తీశాడు. ప్రస్తుతం బుమ్రా అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఏది ఏమైనప్పటికీ, మెల్‌బోర్న్ మైదానంలో అతని రికార్డు కూడా అద్భుతమైనది. అతను ఇక్కడ 2 టెస్టులు మాత్రమే ఆడాడు. అందులో అతను 4 ఇన్నింగ్స్‌లలో 13 అద్భుతమైన సగటుతో 15 వికెట్లు తీసుకున్నాడు. 2018లో తొలిసారి ఇక్కడ ఆడుతున్న బుమ్రా తొలి ఇన్నింగ్స్‌లోనే 6 వికెట్లు పడగొట్టాడు. ఆ మ్యాచ్‌లో తన పేరిట 9 వికెట్లు తీశాడు.

## క్యాలెండర్ ఇయర్‌లో మూడోసారి 600కు పైగా పరుగులు

### స్మృతి మంధాన ప్రస్తుతం అద్భుతమైన ఫామ్

స్మృతి మంధాన ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉంది. వెస్టిండీస్‌తో జరిగిన మొదటి ODIలో 91 పరుగుల ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. ఇది అంతర్జాతీయ క్రికెట్‌లో వరుసగా ఐదవ ఫిఫ్టీ ప్లస్ స్కోర్ కావడం గమనార్హం. ఈ కాలంలో ఆమె స్కోర్లు- 91, 77, 62, 54, 105లుగా నిలిచాయి. స్మృతి మంధాన తన ఇన్నింగ్స్‌లో 91 పరుగులతో 2024లో 600కు పైగా వన్డే పరుగులు పూర్తి చేసింది. ఒక క్యాలెండర్ ఇయర్‌లో మూడోసారి 600కు పైగా పరుగులు చేసిన తొలి భారతీయ మహిళా క్రికెటర్‌గా ఆమె నిలిచింది. ఈ ఏడాది టీ20 ఇంటర్నేషనల్‌లో 600పైగా పరుగులు కూడా చేసింది. 2018లో కూడా రెండు ఫార్మాట్లలో ఇలా చేయడం గమనార్హం. స్మృతి మంధాన 2024లో అంతర్జాతీయంగా 1602 పరుగులు చేసింది. దీని ద్వారా మహిళల క్రికెట్‌లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక అంతర్జాతీయ పరుగులు చేసిన క్రీడాకారిణిగా సరికొత్త రికార్డు సృష్టించింది. 2024లోనే 1593 పరుగులు చేసిన దక్షిణాఫ్రికాకు చెందిన లారా వూల్‌వర్త్ రికార్డును బద్దలు కొట్టింది. స్మృతి మంధాన అంతర్జాతీయ క్రికెట్‌లో 50 ప్లస్ 71 సార్లు స్కోర్ చేసింది. అలాగే, ఇతర ఎడమచేతి వాటం కలిగిన భారతీయ క్రికెటర్లందరూ అంతర్జాతీయ క్రికెట్‌లో 78 సార్లు యాభై ప్లస్ స్కోర్లు సాధించారు. మహిళల క్రికెట్‌లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక పరుగులు చేసిన టాప్-5 జాబితాలో స్మృతి మంధాన పేరు మూడుసార్లు కనిపిస్తుంది. అంతకుముందు 2018లో 1291 పరుగులు, 2022లో 1290 పరుగులు చేసింది. స్మృతి మంధాన మహిళల వన్డేలో తొంభైలలో ఆరోసారి ఔట్ అయింది. ఈ విషయంలో ఆమె ఆస్ట్రేలియాకు చెందిన అలిస్ పెర్రీని సమం చేసింది. భారతీయుల్లో మంధాన తర్వాత ఇలా ఐదుసార్లు చేసిన లిస్టులో మిథాలీ రాజ్ ఉంది. 2024లో భారత్ తరఫున స్మృతి మంధాన అత్యధికంగా 1602 పరుగులు చేసింది. ఆమెకు ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. దీని ద్వారా ఆమె ఈ సంఖ్యను మరింత ముందుకు తీసుకెళ్లవచ్చు. 868 పరుగులు చేసిన షెఫాలీ వర్మ పేరు భారతీయుల్లో తర్వాతి స్థానంలో ఉంది.



# కృనాల్ పాండ్యా, విష్ణు సోలంకి అద్భుతమైన ఇన్నింగ్స్‌లు

విజయ్ హజారే ట్రోఫీలో బరోడా జట్టు అద్భుతాలు సృష్టించింది. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో కృనాల్ పాండ్యా సారథ్యంలోని ఈ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 403 పరుగులు చేసింది. బరోడా తరఫున 25 ఏళ్ల యువ ఓపెనర్ నినాద్ రథ్వా అద్భుత సెంచరీ చేయగా, పార్త్ కోహ్లి, కృనాల్ పాండ్యా హాఫ్ సెంచరీలతో చెలరేగడం విశేషం. బరోడా జట్టు మొత్తంగా 14 సిక్సర్లు, 37 ఫోర్లతో కేరళ బౌలర్లను ఉతికిఆరేసింది. ఈ సీజన్‌లో తొలిసారిగా ఓ జట్టు స్కోరు 400 దాటడం గమనార్హం. తొలుత బ్యాటింగ్ చేసిన బరోడా వేగంగా పరుగులు చేసేందుకు ప్రయత్నించింది. కానీ ఈ ప్రయత్నంలో శాశ్వత్ రావత్ 10 పరుగులకే అవుటయ్యాడు. దీని తర్వాత పార్థ్ కోహ్లీతో కలిసి ఓపెనర్ నినాద్ రథ్వా 160 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి కేరళను చిత్తు చేశాడు. నినాద్ రథ్వా 99 బంతుల్లో 136 పరుగులు చేశాడు. అతడు బ్యాట్‌తో 3 సిక్సర్లు, 19 ఫోర్లు బాదాడు. మరోవైపు పార్థ్ కోహ్లీ 87 బంతుల్లో 72 పరుగులు చేశాడు. అతని బ్యాట్‌తో 3 సిక్స్‌లు, 3 ఫోర్లు వచ్చాయి. కృనాల్ పాండ్యా, విష్ణు సోలంకి అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడారు. పాండ్యా 54 బంతుల్లో 80 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ బరోడా కెప్టెన్ తన ఇన్నింగ్స్‌లో 3 సిక్సర్లు, 7 ఫోర్లు కొట్టాడు. సోలంకి 3 సిక్సర్లు, 3 ఫోర్లు రాబట్టాడు. చివర్లో, భాను పునియా కూడా 15 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 37 పరుగులతో చెలరేగాడు. దీంతో బరోడా జట్టు నిర్ణీత ఓవర్లకు భారీ స్కోర్ సాధించగలిగింది. కృనాల్ పాండ్యా గత మ్యాచ్‌లో ఫ్లాప్ అయ్యాడు, అతడు 33 బంతుల్లో కేవలం 13 పరుగులు చేయగలిగాడు. కానీ ఈసారి అద్భుతంగా పునరాగమనం చేశాడు. గత మ్యాచ్‌లో బరోడా 92 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆ మ్యాచ్‌లోనూ బరోడా 302 పరుగులు చేసింది.








తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
సినిమా
24 మంగళవారం డిసెంబర్ 2024




## క్రికెట్‌కు సచిన్ ఎలాగో.. ఇండియన్ సినిమాకు శంకర్ అలాగా : రామ్‌చరణ్

శంకర్‌గారు కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా. క్రికెట్‌కు సచిన్ ఎలాగో, ఇండియన్ సినిమాకు శంకర్‌గారు అలా. అలాంటి శంకర్‌గారితో పనిచేయడం నా అదృష్టం. నానుంచి సోలో ఫిల్మ్ వచ్చి అయిదేళ్లయింది. ఇది నాకు ప్రత్యేకమైన సినిమా. ఈ మూవీ ఏ ఒక్కర్నీ నిరాశపరచదు.' అని రామ్‌చరణ్ అన్నారు. ఆయన హీరోగా రూపొందుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. ఎస్.శంకర్ దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక పాన్ ఇండియా సినిమా జనవరి 10న విడుదల కానుంది. ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ అమెరికా డల్లాస్‌లో గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమానికి అగ్ర దర్శకుడు సుకుమార్ అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ "రంగస్థలం'కు రామ్‌చరణ్ జాతీయ అవార్డు తీసుకుంటాడని ఆశించా. కానీ రాలేదు. అయితే.. 'గేమ్ చేంజర్' ట్కక్లైమాక్స్ చూశాక, ఈ సినిమాలోని రామ్‌చరణ్ నటనకు పక్కాగా జాతీయ అవార్డు వస్తుందనిపించింది.' అని తెలిపారు. 'మా సంస్థలో ఇది 50వ సినిమా. ఇంత పెద్ద బడ్జెట్ సినిమా తీయడం ఇదే ప్రథమం. శంకర్‌గారి సినిమా సెల్‌ఫోన్‌లో చూస్తే ఫీల్ రాదు. దాన్ని బిగ్ స్క్రీన్‌పైనే ఎక్స్‌పీరియన్స్ చేయాలి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ అంశాలు ఈ సినిమాలో చాలా కనిపిస్తాయి. శంకర్‌గారు అన్నీ తానై నడిపించారు. ఈసారి మామూలుగా కొట్టడంలేదు. గట్టిగా కొట్టబోతున్నాం.' అని దిల్‌రాజు నమ్మకం వ్యక్తం చేశారు. శంకర్ మాట్లాడుతూ 'పోకిరి, ఒక్కడు లాంటి మాస్ మసాలా సినిమా చేయాలి.. కానీ అందులో కూడా నా మార్క్ ఉండాలి అనుకొని ఈ 'గేమ్‌ఛేంజర్' చేశాను. ప్రభుత్వోద్యోగి, పొలిటీషియన్ మధ్య జరిగే సంఘర్షణే ఈ సినిమా. రామ్‌చరణ్ సెటిల్డ్‌గా చేశాడు. పంచెకట్టులో అప్పన్నగా అదరగొట్టేశాడు. ఈ సినిమాకి అందరూ ప్రాణం పెట్టి పనిచేశారు. రేపు ఆ కష్టాన్ని తెరపై చూస్తారు.' అని శంకర్ చెప్పారు. ఇంకా అంజలి, సంగీత దర్శకుడు తమన్, నిర్మాత అనిల్ సుంకర, డైరెక్టర్ బుచ్చిబాబు, ఎస్‌జే సూర్య కూడా మాట్లాడారు.

## కాంగ్రెస్ ఇన్‌చార్జితో అల్లుఅర్జున్ మామ భేటీ



తెలుగు రాష్ట్రాల్లో హీటెక్కిస్తున్న సంధ్య థియేటర్ తొక్కిసలాట వివాదంలో రోజుకో ఎపిసోడ్ ఉత్కంఠను రేపుతోంది. ఈ ఇష్యూపై తెలంగాణ ప్రభుత్వం ఎంత సీరియస్ గాఉందొ ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం వర్సెస్ సినీ ఇండస్ట్రీ అన్నట్లుగా మారింది వ్యవహారం. ఈ క్రమంలోనే అల్లు అర్జున్ మామ, కాంగ్రెస్ నేత కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి టీపీసీసీ ఇన్‌చార్జ్ దీప దాస్ మున్షీ ని కలవడం ఆసక్తికరంగా మారింది. సోమవారం హైదరాబాద్ కి కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జ్ దీప దాస్ మున్షీ వచ్చారు. గాంధీ భవన్ లో కాంగ్రెస్ నేతలతో మీటింగ్ లో పాల్గొని మాట్లాడారు. ఈ క్రమంలోనే అల్లు అర్జున్ మామ, కాంగ్రెస్ నేత కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి ఆమెని కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అల్లు అర్జున్ కేసుపై వ్యవహరిస్తున్న తీరు సంచలనంగా మారిన వేళా ఈ మీటింగ్ ఆసక్తిని రేపుతోంది. మరోవైపు కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మేమందరం ప్రెస్ మీట్ లో ఉండంగా అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి గారు గాంధీభవన్ వచ్చారు. ఆయన బయటకు వెళ్లిపోయాక నాతో ఫోన్ మాట్లాడారు. మళ్ళీ వచ్చి కలుస్తానని చెప్పారు. అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి నా పాత మిత్రుడు, కాంగ్రెస్ వాది. చంద్ర శేఖర్ రెడ్డితో తప్పకుండా మాట్లాడుతా. ఏదైనా విషయాలు ఉంటే చర్చించుకుంటాం. అల్లు అర్జున్ అంశంలో ఒక నిండు ప్రాణం పోయింది. మరొక ప్రాణం కొట్టుమిట్టాడుతుంది.11 గా ఉన్న అల్లు అర్జున్ ను అరెస్ట్ చేశారు. ఆయనకు బెయిల్ వచ్చింది. దీనిపై రాజకీయ లబ్ధి పొందేందుకు చిత్ర సీమ చరిత్ర తెలియనివాళ్లు మాట్లాడుతున్నారు. బాధ్యత గల పదవిలో ఉన్న కిషన్ రెడ్డి, తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి మీకు తెలీదా? వాళ్లు కూడా అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. చిత్రసీమకు కాంగ్రెస్ పార్టీకి ఉన్న అనుబంధం వీళ్లకు తెలుసా? చిత్ర సీమ హైదరాబాద్ ఎలా వచ్చిందో వీళ్ళకు తెలుసా? పుష్ప 2కి కూడా వెసులుబాటు ఇచ్చింది ప్రభుత్వమే. రాజకీయ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదని' హితవు పలికారు.

## ఇసారి ఆ తప్పు జరగదు : ప్రశాంత్‌నీల్

ప్రభాస్ 'సలార్' సినిమా విడుదలై ఏడాది పూర్తయింది. ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 700కోట్ల వసూళ్లను రాబట్టిన విషయం తెలిసిందే. ఈ సినిమా చివర్లో దర్శకుడు ప్రశాంత్‌నీల్ 'సలార్ 2 శౌర్యాంగపర్వం'ను కూడా ప్రకటించేశాడు. దాంతో అభిమానులు సెకండ్ పార్ట్ కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో వారందరికోసం 'సలార్ 2' అప్‌డేట్‌ని ఇచ్చేశారు ప్రశాంత్‌నీల్. ఆయన మాట్లాడుతూ ' 'సలార్' భారీ విజయాన్ని సాధించినా.. ఒక దర్శకుడిగా ఆ సినిమా విషయంలో పూర్తి సంతృప్తిగా లేను. ఎక్కడో 'కేజీఎఫ్' ఛాయలు ఆ సినిమాలో కనిపిస్తుంటాయి. 'సలార్ 2 శౌర్యాంగపర్వం'లో మాత్రం ఆ తప్పు జరగదు. ఓ కొత్త సినిమాను ప్రేక్షకులు చూస్తారు.' అని చెప్పుకొచ్చారు. ఇంకా మాట్లాడుతూ 'ఈ కథ రాసుకున్నప్పుడే రెండు భాగాలుగా తీయాలని నిర్ణయించుకున్నా. ఎందుకంటే ఇది దేవా- వరదా అనే ఇద్దరు స్నేహితుల కథ. మలుపులు, కుదుపులు లేకపోతే కథ రక్తికట్టదు. స్నేహం సాఫీగా సాగితే కిక్కుండదు. అందుకే.. కష్టమైనా సరే.. వారిద్దర్నీ విడగొట్టాలి. వారి మధ్య ఓ పెద్ద అపార్థం సృష్టించాలి. ఒకరినొకరు అపార్థం చేసుకోవాలి. శత్రువులుగా మారాలి. ఈ తర్వాత ఏమైంది? అనేది తెరపైనే చూడాలి. దాన్ని ఇప్పుడే రివీల్ చేయలేను.' అంటూ నవ్వేశారు ప్రశాంత్‌నీల్.





## గూగుల్ సెర్చింగ్‌లో నెంబర్‌వన్‌గా.. త్రిప్తి డిమ్రీ

'యానిమల్'కి ముందు కూడా త్రిప్తి డిమ్రీ సినిమాలు చేసింది. కానీ గుర్తింపు రాలేదు. కానీ 'యానిమల్' తర్వాత రాత్రికి రాత్రి స్టార్ అయి కూర్చుంది. రీసెంట్‌గా ఈ అందాలభామ మరో అఛీవ్‌మెంట్ కూడా సాధించింది. బాలీవుడ్‌లో తన తోటి హీరోయిన్లందర్నీ వెనక్కు నెట్టి నంబర్‌వన్‌గా నిలిచింది. ఇది ఎలా సాధ్యం? అనుకుంటున్నారా!.. అసలు విషయం ఏంటంటే.. అసలే బాలీవుడ్‌లో స్టార్స్ తాకిడి ఎక్కువ. వారందరినీ దాటుకొని గూగుల్ సెర్చ్‌లో నంబర్‌వన్‌గా నిలిచింది త్రిప్తి డిమ్రీ. ఇది కూడా తక్కువ విషయమేం కాదు. ఈ పరిణామంపై తెగ సంబరపడిపోతున్నది ఈ అందాలభామ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'నా గురించి తెలుసుకోవాలని ఇంతమంది ఉత్సాహపడ్డారంటే అది నిజంగా నా విజయమే. ఈ క్రేజ్‌కి కారణం 'యానిమల్'. థ్యాంక్యూ సందీప్ సార్. 'యానిమల్ 2' కోసం ఎదురు చూస్తున్నా. అందులోనూ అందరూ మెచ్చేలా నా పాత్ర ఉంటుంది.' అంటూ చెప్పుకొచ్చింది త్రిప్తి డిమ్రీ.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written